విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 21-09-2025 | సంపుటి : 11 | సంచిక : 223 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

## చెత్తపన్ను తొలగించమే కాదు..రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా
## మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు




పల్నాడు,సెప్టెంబర్20:రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు– చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు– ఎనర్జీ ప్లాంట్లు– ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷–లాంట్లు– నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు.

# తిరుమల శ్రీవారికే శఠగోపం

## స్వామివారి పరకామణి దోపిడీ
## ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు

అమరావతి,సెప్టెంబర్20: వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు– జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్లో పెట్టు–బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని



నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు– రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు.

# రాజమండ్రి వాసులకు శుభవార్త

## తిరుపతికి నేరుగా విమానసర్వీస్
## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు– సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటల కు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ–ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు– చేయడం జరిగిందన్నారు. ఈ రూట్లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

## అదే మనకు అతిపెద్ద శత్రువు
## విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
## ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

గాంధీనగర్,సెప్టెంబర్20: హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్–1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష



డాలర్లకు పెంచుతున్నట్లు– ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు.

# ప్రివిలేజ్ కమిటీ చైర్మన్గా బీ.టి.నాయుడు బాధ్యతలు స్వీకరణ

## సీఎం చంద్రబాబుకు మర్యాదపూర్వక కృతజ్ఞతలు
## ఎమ్మెల్సీబీటీ నాయుడు.

కర్నూలు(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్గా ఇటీవల నియమితులైన ఎమ్మెల్సీ శ్రీ బీ.టి.నాయుడు మాన్యులైన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని ఆయన ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తనకు ఈ అవకాశం కల్పించడం పట్ల గాఢమైన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన ప్రాధాన్యత శాసనమండలి సభ్యుల గౌరవాన్ని కాపాడటమేనని, ఇందుకోసం సమర్థవంతమైన విధానాలను అనుసరిస్తూ కృషి చేస్తానని బీ.టి.నాయుడు స్పష్టం చేశారు.




# పీపీపీ విధానంపై చర్చకు రా.. జగన్కు మంత్రి సత్యకుమార్ స్ట్రాంగ్ సవాల్

అమరావతి, సెప్టెంబరు 20 : పీపీపీ విధానంపై చర్చకు రావాలనే తన ప్రతిపాదనకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకూ ఎందుకు స్పందించలేదని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని అహర్నిశలూ అనేక వ్యయప్రయాసలకు పాటుపడుతున్న జగన్ ఇకనైనా చర్చకు రావాలని ఛాలెంజ్ చేశారు. అందరినీ కొంతకాలం జగన్ మోసగించొచ్చు కానీ పూర్తి కాలం మోసగించలేరని మండిపడ్డారు. ఇవాళ(శనివారం) అమరావతి వేదికగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు.పీపీపీ విధానంలో కొన్ని వైద్య కళాశాలల అభివృద్ధి, నిర్వహణపై తన వాదనకు వైసీపీలోనే మద్దతు లేదని జగన్ గ్రహించినందుకు అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నిన్న (శుక్రవారం) చేపట్టిన నిరసన కార్యక్రమాల వైఫల్యం ద్వారా ఈ మేరకు ఆయనకు జ్ఞానోదయం కలగడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డి వాదనను సమర్థించకపోవడంతో నిరసన కార్యక్రమం నీరసించిపోయిందని విమర్శించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.పులివెందులలోనూ జగన్ రెడ్డి ఆశించిన మేరకు మద్దతు లేకపోవడం ఆయన వాదనలోని డొల్లతనాన్ని బహిర్గతం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా పెంచి రాజకీయ దురుద్దేశంతో నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఇలాంటి చర్యలు జగన్ ద్వంద ప్రమాణాలకు అద్దం పడుతున్నారని ఆగ్రహించారు. జగన్ ఆలోచనలు ఏపీ ప్రజలు అర్థం చేసుకోవడంతో వారి నిరసన కార్యక్రమం ఫ్లాప్ అయ్యిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు




# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

9 మంది ఐఏఎస్ల బదిలీ

అమరావతి, సెప్టెంబరు 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బదిలీ అయిన అధికారులు వీరే..
ఏపీ జెన్కో ఎండీగా నాగలక్ష్మి
ఆర్ అండ్ ఆర్ డైరెక్టర్గా ప్రశాంతి
స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీగా బీఆర్ అంబేద్కర్
ఎక్సైజ్ డైరెక్టర్గా చామకుర్తి శ్రీధర్
సీఆర్డీఏ అదనపు కమిషనర్గా భార్గవ్ తేజ
కృష్ణా జాయింట్ కలెక్టర్గా మల్లవరపు నవీన్
ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈఓగా కట్టా సింహాచలం
నెల్లూరు జాయింట్ కలెక్టర్గా ముగిలి వెంకటేశ్వర్లు
రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా మల్లిఖార్జున



# సంపాదకీయం

ఆదివారం 21-09-2025

## మావోయిస్టుల్లో మార్పు సాధ్యమేనా

ఆపరేషన్ కగార్.. మావోయిస్టులను కంగారెత్తిస్తున్నాయి. అందుకే కాల్పుల విరమణ పాటిద్దాం.. చర్చలకు సిద్ధం అని చెప్పడం సంచలనంగా మారింది.ఇకపై ప్రజాపోరాటాల్లో పాల్గొంటామన్న మావోలు. మావోయిస్టు పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయం చుట్టూ పెద్ద కథే నడుస్తోంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేటెస్ట్ గా ఒక ప్రకటన రిలీజ్ అయింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ ఫోటోను తాజా స్టేట్ మెంట్లో ప్రింట్ చేశారు. అంతే కాదు ప్రజాభిప్రాయాలు పంచుకునేందుకు ఫేస్ బుక్, ఈ మెయిల్ ఐడీలను జత చేశారు. నిజానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేవు. కానీ ఇది నిజమే అంటున్నారు. నెల రోజుల తర్వాత బయటికొచ్చిన స్టేట్మెంట్. ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ స్టేట్ మెంట్ నెల రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 16న రాత్రి వెలుగులోకి వచ్చింది. శాంతి చర్చకు సిద్ధమే అన్న సంకేతాలు పంపారు. ఈఏడాది మార్చి నుంచి మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోందని, మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు. ఒకవైపు తుపాకులు చేతబట్టి ఇంకోవైపు చర్చలు అంటే ఎలా అని క్వశ్చన్ కూడా చేశారు. వీటికి తోడు 2024 జనవరి నుంచి బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేయించి దొరికితే ఎన్ కౌంటర్ అన్నట్లుగా వ్యవహారం నడిపిస్తోంది. చాలా మంది ఎన్ కౌంటర్లలో హతమయ్యారు. ఇందులో పార్టీ అగ్రనేతల నుంచి కామన్ మావోయిస్టుల దాకా ఉన్నారు. మే 21న గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది చనిపోయారు. ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేసిన కేంద్రం. పైగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను స్పీడప్ చేసింది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల అంతమే పంతంగా ముందుకెళ్తోంది. మొన్నటికి మొన్న కర్రెగుట్టల్ని జల్లెడ పట్టి కథ ముగించారు. ఇంకా కూంబింగ్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లు ఇలా అన్ని చోట్లా గాలింపు పెరగడంతో మావోయిస్టులకు షెల్టర్ కరువైంది. దీంతో బస్వరాజ్ ఆలోచనలకు తగ్గట్లుగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము నిర్ణయించుకున్నామంటోంది మావోయిస్టు పార్టీ. ఆయుధాలు విదిలి జనజీవన స్రవంతిలో కలవాలన్న ప్రధాని సూచనతో తాము వెపన్స్ వదిలేయాలని డిసైడ్ చేసుకున్నామంటున్నారు. హోంమంత్రి లేదంటే ఆయన ప్రతినిధి ఎవర్ని నియమించినా చర్చలకు సిద్ధమంటున్నారు. అయితే తమ అభిప్రాయం చెప్పడానికి తమ ఇతర సహచరులు, అలాగే జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను సంప్రదించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇందుకోసం నెల రోజుల టైం ఇవ్వాలన్నారు. ఆ లోపు కూంబింగ్ వద్దు.. బలగాల కాల్పులు వద్దు అని కోరుకుంటున్నారు. చర్చల విషయంలో ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారానైనా తమ అభిప్రాయాలను పంచుకోవడానికి రెడీ అంటున్నారు. సో ఇప్పుడు అసలు గేమ్ షురూ కాబోతోంది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల్ని నామరూపాల్లేకుండా చేయాలని, పూర్తిగా రెడ్ కారిడార్ అన్నదే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఉంది. అయితే మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం, లేదంటే ఎన్ కౌంటర్లలో హతమార్చడం ఈ రెండే టార్గెట్. మధ్యలో చర్చలకు తావు లేదని కేంద్రం అంటోంది. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందన్నది కీలకంగా మారింది. మావోయిస్టుల్లో ఇప్పుడు అగ్రనేతలంతా చాలా వరకు ఎన్ కౌంటర్ అయ్యారు. కొందరే మిగిలారు. అందులో చాలా మంది లొంగిపోవడానికి రెడీగా లేరు. చావో రేవో అంటున్నారు. అటు మరికొందరు కగార్ తో ఏ ఒక్కరు కూడా బతికే పరిస్థితి లేదంటున్నారు. అందుకే ఆయుధాలు వదిలి చర్చలకు ప్రయత్నిద్దామని చెప్పి ఇలా లేఖ రిలీజ్ చేశారా? అసలు ఈ లేఖ నిజమా కాదా అన్నది కూడా మరో డౌట్ గా మారింది. మరిప్పుడు గేమ్ ఎలా మారబోతోంది? జనంలోనే ఉండి పోరాటాలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం అస్సలు ఛాన్స్ ఇవ్వట్లేదు. ఈ మొత్తం ఎపిసోడ్ లో సామాన్యులకు ఇబ్బందులు వస్తున్నాయని, కోవర్టులని, మరొకటని సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ఏ ప్రజల కోసమైతే అడవుల బాట పట్టారో ఇప్పుడు జనంలోనే ఉండి ప్రజాపోరాటాలు చేయాలన్న నిర్ణయానికి మావోలు వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ మావోయిస్టులు నిజంగానే తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందంటున్నారు. నిజానికి కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులతో అసలు చర్చలే లేవంటోంది. అయితే లొంగిపోవడం, లేదంటే ఎన్ కౌంటర్ అవడం రెండే ఆప్షన్లు ఇచ్చింది. సో నెల రోజులు కాల్పుల విరమణ కొనసాగు తుందా లేదా అన్నది కూడా పెద్ద డౌటే. తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర ఇలా రెడ్ కారిడార్ ఏరియాల్లో అగ్రనేతలంతా ఒక్కొక్కరుగా వచ్చి డీజీపీలు, ఐజీలు ఇలా పోలీస్ ఆఫీసర్ల ముందు లొంగిపోతున్నారు.ే తెలంగాణలో డీజీపీ ముందు సుజాతక్క సరెండర్ అయ్యారు. మావోలకు బలగాలపై తిరగబడే పరిస్థితి ఉందా? సో కేంద్ర ప్రభుత్వం సిగ్నల్స్ ప్రకారం చూస్తే మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వదులుకోవడమే మార్గంగా కనిపిస్తోంది. బలగాలపై తిరగబడే పరిస్థితి అసలే లేదు. సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా పోరాటాలే చేయడం మార్గం ఉంది. సో ఫైనల్ గా మావోయిస్టు ఉద్యమంలో బిగ్ ట్విస్ట్ వచ్చినట్లైంది.

# కాంగ్రెస్ రాష్ట్రాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్న కంపెనీలు

## తెలంగాణ నుంచి ఎల్ అండ్ టీ, కర్ణాటక నుంచి బ్లాక్ బక్

హైదరాబాద్, సెప్టెంబర్ 20, ఒకప్పటి రోజులు కావు ఇవి. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించే రోజులు కావు ఇవి. మొత్తంగా చూస్తే ప్రైవేట్ కంపెనీలే చాలావరకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఉపాధి కల్పిస్తున్నాయి. ఇక ఐటీ విస్ఫోటనం వల్ల చాలా వరకు కార్పొరేట్ కంపెనీలు అన్ని దేశాల యువతకు ఉపాధిని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన అనే విషయాన్ని పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయి. రాయితీలు ఇస్తూ.. భూములను కట్టబెడుతూ.. రకరకాల సౌకర్యాలు కల్పిస్తూ తరిస్తున్నాయి. అమెరికా నుంచి ఇండియా వరకు ఇదే పరిస్థితి.కార్పొరేట్ కంపెనీలు అన్ని వసతులు చూసుకున్న తర్వాతే కార్యకలాపాలు మొదలు పెడతాయి. రోడ్లు, విద్యుత్తు, నీటి సరఫరా, మౌలిక వసతులు చూసుకున్న తర్వాతే ఉత్పత్తి ప్రారంభిస్తాయి. ఇందులో ఏది తేడా ఉన్నా సరే కంపెనీలు వెళ్ళిపోతుంటాయి. ఒక కంపెనీ ఒక ప్రాంతం నుంచి వెళ్ళిపోయింది అంటే అక్కడ అనేక రకాల సమస్యలు ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు పాకిస్థాన్ నుంచి మైక్రోసాఫ్ట్ వెళ్లిపోయింది అంటే.. అక్కడ రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణం. ఒక కంపెనీ వెళ్లిపోతే ఆ ప్రాంతం మీద తీవ్రస్థాయిలో ప్రభావం పడుతుంది. ఆర్థికపరంగా, సామాజికపరంగా ఇబ్బంది ఎదురవుతుంది.కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం బ్లాక్ బక్ అనే కంపెనీ వెళ్ళిపోతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో రోడ్లు గుంతలు గుంతలుగా ఉండడంతో తట్టుకోలేక తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ ప్రకటించినట్టు వార్తలు వస్తున్నాయి.. కేవలం ఈ కంపెనీ మాత్రమే కాదు.. చాలా కంపెనీలు బెంగళూరు నగరంలో ని రోడ్లు అద్వానంగా ఉండడంతో ఇదే బాటలో ఉన్నట్టు తెలుస్తోంది. అరగంట ప్రయాణానికి రెండు గంటల వరకు సమయం పడుతూ ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల గుంతల వల్ల అక్షరాల ప్రతి ఏడాదికి 20వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది. ఇక వర్షం కురిస్తే రోడ్డుమీద వెళ్లడం కంటే లైఫ్ బోట్లలో ప్రయాణించడం ఉత్తమం అని అక్కడి ఉద్యోగులు భావిస్తున్నారట. పరిస్థితి ఇంత అద్వానంగా ఉన్నప్పటికీ బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ నిశ్శబ్దంగా ఉంటున్నదట.. దీంతో అన్ని కంపెనీలు బాబోయ్ మాకొద్దీ ఇండియన్ సిలికాన్ వ్యాలీ అనుకుంటూ వెళ్లిపోతున్నారట. ఇదే క్రమంలో ఆ కంపెనీలను మిగతా ప్రభుత్వాలు ఆహ్వానిస్తున్నాయట. ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నాయట.తెలంగాణ రాష్ట్రంలో మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని ఇప్పటికే ఎల్ అండ్ టి భావించింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి ఒక వర్తమానం కూడా పంపిందని వార్తలు వస్తున్నాయి. ఎల్ అండ్ టి కంపెనీని వసూళ్ల కోసం వేధించడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఇప్పటికే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీనికి తగ్గట్టుగానే మెట్రో రెండవ దశలో ఎల్ అండ్ టీ ని ప్రభుత్వం పక్కన పెట్టింది. పైకి ఆస్తులు నిర్వహణ.. ఇతర విషయాలలో ఎల్ అండ్ టీ వ్యవహార శైలి బాగోలేదని ప్రభుత్వం ఆరోపిస్తోంది. కానీ తెరపైకి మాత్రం వసూళ్ల వ్యవహారమే కారణమని తెలుస్తోంది. ఇది ఏమైనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణలో రెండు కార్పొరేట్ కంపెనీలు బయటికి వెళ్లిపోవడం నిజంగానే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ఓటు చోరీ అంటూ.. ప్రభుత్వ మారాలంటూ ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పరిణామాలు ఒకరకంగా గుదిబండలే.

# ఐఫోన్ 17 కోసం బారులు




బెంగళూరు, సెప్టెంబర్ 20, (న్యూస్ పల్స్)ఆపిల్ ఐఫోన్ 17 సిరీస్ ఇండియాలో అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ 19, 2025న ముంబై బంద్రా?కుర్లా కాంప్లెక్స్ యాపిల్ స్టోర్ వద్ద అందుబాటులోకి వచ్చింది. అయితే ఫోన్ కోసం రాత్రి నుంచి లైన్లు పడుకున్న ఫ్యాన్స్ మధ్య ఉత్తేజం ఆకస్మిక కొట్టుకోవడాలుగా మారింది. సెక్యూరిటీ సిబ్బంది జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఈ షాకింగ్ ఘటనలు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవుతున్నాయి. ఇండియన్ ఐఫోన్ మార్కెట్ ప్రీమియం డిమాండ్‌ను మరింత హైలైట్ చేస్తున్నాయి.ఆపిల్ సెప్టెంబర్ 9న ప్రకటించిన ఐఫోన్ 17 సిరీస్‌లో ఐఫోన్ 17,ఐఫోన్17 ప్రో, ఐఫోన్ 17 ప్రో ఓజీలీ, కొత్త ఐఫోన్ ంతితీ మోడల్స్ ఉన్నాయి. ఇండియాలో ధరలు రూ.82,900 నుంచి రూ.2,29,900 వరకు ఉన్నాయి, ఇది మునుపటి మోడల్స్‌తో సమానంగా ఉంది. కీ ఫీచర్లలో అధునాతన ఏఐ ఇంటిగ్రేషన్, మెరుగైన కెమెరాలు, లాంగ్?లాస్టింగ్ బ్యాటరీలు, కాస్మిక్ ఆరెంజ్ వంటి కొత్త కలర్ ఆప్షన్లు ఉన్నాయి. ఇండియాలో ప్రీ?ఆర్డర్లు రికార్డ్ స్థాయిలో జరిగాయి, ముఖ్యంగా ప్రోట మోడల్స్ కొత్త కలర్‌లు త్వరగా స్టాక్ అవుట్ అయ్యాయి. ఈ లాంచ్ ఇండియాలో ఆపిల్‌కు మరో మైలురాయి. ఢిల్లీ సాకెట్, ముంబై బీకేసీ, బెంగళూరు స్టోర్ల వద్ద రాత్రి 3 గంటల నుంచి క్యూలు పడ్డాయి. ముంబై బీకేసీ స్టోర్ వద్ద రాత్రి నుంచి లైన్లు ఏర్పడటం, అహ్మదాబాద్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కస్టమర్లు క్యాంప్ చేయడం ఆపిల్ ఫోన్లపై భారతీయుల పిచ్చికి అద్దం పడుతున్నాయి.ఉదయం 5 గంటలకు ముంబై బీకేసీ జియో వరల్డ్ డ్రైవ్ స్టోర్ వద్ద వందలాది మంది క్యూలో నిలిచారు. స్టోర్ తెరవగానే ఉత్సాహం ఎక్కువ కావడంతో కొంతమంది మధ్య గొడవ మొదలై అది క్రమంగా కొట్టుకునే వరకు వెళ్లింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే జోక్యం చేసుకుని, లైన్లను కట్టుబడి నిర్వహించారు. ఢిల్లీ సాకెట్ స్టోర్ వద్ద కూడా భారీగా ఐఫోన్ లవర్స్ బారులు తీరారు. కానీ ముంబైలోని ఘటన ఎక్కువ ఆకర్షణ పొందింది. కస్టమర్లు 'కాస్మిక్ ఆరెంజ్ ఖతీనీ ఓజీలీ కోసం రాత్రి 8 గంటల నుంచి వెయిట్ చేస్తున్నారని, కెమెరా, డిజైన్ మార్పులు ఆకర్షించాయని చెప్పుకున్నారు.ఇండియాలో ఐఫోన్ డిమాండ్ ఎందుకు ఇంత ఎక్కువ? ముందుగా, ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ గత ఐదేళ్లలో 25% వృద్ధి చెందింది. ఆపిల్ దీనిలో 60% షేర్ పొందింది. యువతలో స్టేటస్ సింబల్‌గా మారిన ఐఫోన్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల మార్కెటింగ్ వల్ల ఎక్కువ ఆకర్షణ పొందుతోంది. ఇండియాలో ఆపిల్ స్టోర్లు (2023లో ఓపెన్ అయినవి) ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ అందిస్తున్నాయి, ఇది లాంచ్ డేను ఈవెంట్‌గా మార్చింది. ఆర్థికంగా, మధ్యతరగతి ఆదాయం పెరగడం, ఈఎంఐ ఆప్షన్లు, ట్రేడ్?ఇన్ స్కీమ్‌లు ఖరీదైన డివైస్‌లను సులభం చేస్తున్నాయి. అయితే, ఈ క్రేజ్ విమర్శలు కూడా ఉన్నాయి ? హై ప్రైస్ డెస్పైట్ లోకల్ మాన్యుఫాక్చరింగ్, 'ఆక్సిజన్ వేర్' అనే ట్రోల్స్. ముంబై ఘటన ఈ క్రేజ్‌ను 'షాకింగ్'గా చూపిస్తూ, భవిష్యత్ లాంచ్‌లలో మరిన్ని మేనేజ్‌మెంట్ చర్యలు అవసరమని సూచిస్తోంది.ఐఫోన్ 17 కోసం క్యూ లైన్లో బార్లు తీరిన ఐఫోన్ లవర్స్ఇండియాలో ఐఫోన్ 17 సిరీస్ 4 అధికారిక స్టోరుల్లో అందుబాటులోకి వచ్చాయి

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు


హైదరాబాద్, సెప్టెంబర్ 20, తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి. 2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు ? పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యా యాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) ? బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు ? సంజయ్, పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి. రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్యేలను 'ప్రజల మండేట్‌ను ద్రోహం చేసినవారు'గా విమర్శిస్తున్నారు. ఉప ఎన్నికలకు డిమాండ్ చేస్తున్నారు.మొత్తంగా ఈ పరిణామం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది, ఎందుకంటే పది సీట్లు కోల్పోతే అసెంబ్లీ మెజారిటీకి ప్రభావితమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని 'సాధారణ ప్రక్రియ'గా వర్ణించినప్పటికీ, ఎమ్మెల్యేలు న్యాయ సలహాలతో సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. బీఆర్ఎస్ వర్గాలు ఇది 'అనైతిక రాజకీయాలకు' బహిరంగత్వం అని వాదిస్తూ, ఈ కేసు తమ పార్టీకి మార్గదర్శకంగా మారుతుందని ఆశిస్తున్నాయి.

## బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో పెచ్చులూడి కిందపడ్డ పైకప్పు

హైదరాబాద్,రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో వున్న బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో పైకప్పు పెచ్చులూడి కిందపడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గత సంవత్సరం నుండి ఆర్‌డబీ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయం సిబ్బంది అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలను కనీసం కూడా మెయింటెనెన్స్ చేయడం లేదని ఆరోపించారు.

# హెచ్-1బీ వీసాలకు లక్ష డాలర్లా

హైదరాబాద్, సెప్టెంబర్ 20, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు.. ఊ1ః వీసా ఫీజు ఏకంగా లక్ష డాలర్లకు పెంచేశారు. ఔను.. లక్ష డాలర్లు.. మన కరెన్సీలో దాదాపు 90 లక్షల రూపాయలు కడితేనే ఊ1ః ఇస్తారట..! అలాగే.. ఊ1ఃపై వచ్చేవారికి ఏటా కనీసం లక్ష డాలర్ల జీతం ఉండాలనే నిబంధన పెట్టారు. టెక్ కంపెనీలకు ఇది పిడుగు లాంటి వార్తే..! ఇంకా క్లారిటీగా చెప్పాలంటే మన భారత్‌కు అమెరికా డోర్స్ క్లోజ్ చేసే ప్రయత్నం చేశారు ట్రంప్.. ఓ పక్క ట్రేడ్ డీల్ రచ్చ కొనసాగుతుండగానే ఊ1ఃపై నిర్ణయం తీసుకోవడం పెను సంచలనంగా మారింది.హైలీ స్కిల్డ్ అయితేనే అమెరికాలో చోటు అన్నట్టుగా పాలసీ మార్చి ఇప్పుడు మన టెక్కీలపై దెబ్బకొట్టారు ట్రంప్. భారత్‌తోపాటు చైనాపై ఇప్పుడు ఈ వీసాల ప్రభావం దారుణంగా ఉండబోతోంది. అమెరికన్లను నియమించుకోండి.. అమెరికా ఫస్ట్ అంటూ ఒకటికి పదిసార్లు చెప్తున్న ట్రంప్.. ఊ1ః ఫీజు లక్ష డాలర్లకు పెంచడం ద్వారా తన ఉద్దేశం ఏంటో క్లియర్‌గానే బయటపెట్టేశారు. తాజాగా హెచ్?1బీ వీసాలకు ఏటా లక్ష డాలర్ల (సుమారు 84 లక్షల రూపాయలు) అదనపు ఫీజు చెల్లించాలన్న ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇప్పుడు ఈ మార్పు ద్వారా కంపెనీలు ప్రతి వీసాకు భారీ ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తుంది. ఈ వీసా కూడా మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు మాత్రమే చెల్లుబాటవుతాయి. ఈ చర్య ద్వారా, ట్రంప్ ప్రభుత్వం విదేశీయుల రాకకు చెక్ పెట్టాలని చూస్తోంది. వాణిజ్య మంత్రి హ్వావర్డ్ లట్నిక్ మాట్లాడుతూ, 'ఇది అమెరికన్ యువతకు శిక్షణ అవకాశాలను పెంచుతుంది, విదేశీయులను తక్కువ జీతాలకు బదలాయించకుండా చూస్తుంది' అని చెప్పారు.కొత్త




హెచ్?1బీ వీసా నిబంధన భారత ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గతేడాది (2024) హెచ్?1బీ వీసాలలో 71% భారతీయులకే లభించాయి. చైనా 11.7%తో రెండో స్థానంలో ఉండగా, ఈ వీసాలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, ఇంజనీర్లు, హెల్త్‌కేర్ నిపుణులకు ఉపయోగపడతాయి. భారతీయ ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఈ వీసాలపై ఎక్కువగా ఆధారపడతాయి. ఈ ఫీజు పెరుగుదల వల్ల వాటి షేర్లు 2 నుంచి 5% వరకు పడిపోయాయి. 2025 మొదటి అర్ధవార్షికంలోనే అమెజాన్ 12 వేలకుపైగా, మైక్రోసాఫ్ట్, మెటా ప్రతి ఒక్కటి 5 వేలకుపైగా వీసాలు పొందాయి. కానీ ఇకపై ఈ సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. భారతీయ విద్యార్థులు, యూఎస్ విశ్వవిద్యాలయాల నుంచి గ్రాడ్యుయేట్లు కూడా ఈ వీసాల ద్వారా ఉద్యోగాలు పొందుతారు, కానీ ఈ ఫీజు వల్ల వారి అవకాశాలు పరిమితమవుతాయి. ఇది భారతీయ ఐటీ ఎగుమతులు, రెమిటెన్స్‌లపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చు.ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యను 'అమెరికా ఫస్ట్' విధానంలో భాగంగా చూస్తోంది. వారి వాదన ప్రకారం, హెచ్?1బీ కార్యక్రమం విదేశీయులను తక్కువ జీతాలకు (సుమారు 60,000 డాలర్లు) నియమించడం ద్వారా అమెరికన్ కార్మికులను(లక్ష డాలర్లు పైగా) దెబ్బతీస్తోంది. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ప్రవర్తనా నియమాలను సవరించమని ఆదేశించడం ద్వారా, వీసా కార్మికుల జీతాలను పెంచి, స్థానికులకు పోటీని తగ్గించాలని లక్ష్యం. ఇది 65,000 మాములు + 20,000 అధునాతన డిగ్రీలు వీసాల సంఖ్యను మరింత తగ్గించవచ్చు. ఎందుకంటే లాటరీ విధానం ఇప్పటికే 20% మాత్రమే ఆమోదాన్ని ఇస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ, 'మనకు అత్యుత్తమ ప్రతిభలు కావాలి, కానీ అమెరికన్ యువతను మొదట ప్రోత్సహించాలి' అని స్పష్టం చేశారు. ఇది టెక్ రంగంలో ఉద్యోగాలను స్థానికులకు మళ్లించేందుకు ఉద్దేశించబడింది.ఈ విధానానికి టెక్ దిగ్గజాలు, ఎలాన్ మస్క్ వంటి నిపుణులు వ్యతిరేకిస్తున్నారు, ఎందుకంటే ఇది అమెరికా పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ కౌన్సిల్ పాలసీ డైరెక్టర్ ఆరన్ రైఖ్లిన్?మెల్నిక్, 'కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇటువంటి ఫీజులు చట్టవిరుద్ధం' అని హెచ్చరించారు. ఇప్పటికే 'గోల్డ్ కార్డ్' ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టారు, ఇది 10 లక్షల డాలర్లు చెల్లించగల విదేశీయులకు వేగవంతమైన వీసాలు ఇస్తుంది, కానీ ఇది సామాన్య ఐటీ నిపునులకు కష్టమైంది ఈ మార్పు ఐటీ రంగంలో ఉద్యోగాలు 20?30% తగ్గించవచ్చు. భారతీయులు కెనడా, యూరప్ వంటి దేశాల వైపు మళ్లవచ్చు. మొత్తంగా, ఇది ట్రంప్ ఇమిగ్రేషన్ క్రాక్‌డౌన్‌లో మరో మైలురాయి. కానీ దీర్ఘకాలికంగా అమెరికా ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా మారవచ్చు.

# కాంగ్రెస్ కు వరుస కష్టాలు

## గులాబీ సమస్యలే శ్రీరామరక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 20, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కోంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ొాఅ, ొా, ఃఅ, ఇఃఅ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ. 8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖఉ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు , వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది.దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42% రిజర్వేషన్ కూడా సమస్యగా మారింది. కామారెడ్డి డిక్లరేషన్ లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని నెరవేర్చలేకపోతున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చిన అంశంలోనూ ప్రభుత్వం ఇక్కట్లు పడుతోంది. స్పీకర్ అక్టోబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మేము బీఆర్ ఎస్ లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో జాయిన్ కాలేదు అని ఎమ్మెల్యేలంటున్నారు. అయితే ప్రజల్ని ఎలా మోసం చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పెరిగితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్, కేసీఆర్‌కు అనుకూలతగా మారాలి. కానీ ప్రస్తుతం బీఆరెస్ పార్టీ పై కానీ, కేసీఆర్ పై కానీ అంతగా సానుకూలత రావడం లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేయకపోవడమే. ఇటీవల జగదీష్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. తాము ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఉన్న ఇలాంటి పరిస్థితిని బీఆర్ఎస్ ఇంకా పూర్తి స్థాయిలో పొలిటికల్ గా బలపడేందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు. దానికి కారణం పార్టీ అధ్యక్షుడు ఇంకా బయటకు రాకపోవడం అనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాటు తిరుగులేని అధికారం అనుభవించిది. తమ చేతి నుంచి జారిపోదనుకున్న అధికారం జారిపోవడంతో నిరాశ నిస్ప్రహలకు గురైంది. ఇప్పటికీ తేరుకుంటున్న సూచనలు కనిపించడం లేదు. కుటుంబంలో ఎర్పడిన కలహాలు.. కేసీఆర్ ఇంకా బయటకు రాకపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్ నేరుగా ప్రజాభిమానాన్ని పొందలేకపోతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ ను కేటీఆర్ నడుపుతున్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర కొత్తగా పోషిస్తోంది. కొత్త మార్గంలో వెళ్తోంది. ఎక్కువగా సోషల్ మీడి యాపై దృష్టి కేంద్రీకరిస్తోంది.

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

## ఆస్పత్రుల మాటొకటి... సర్కారీ మరొకటి

హైదరాబాద్, సెప్టెంబర్ 20,)తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి.ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరోగ్యశ్రీ సేవలపై ప్రభుత్వం స్పందిస్తూ కేవలం 13శాతం ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, మిగతా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం అందుతోందని అంటోంది. ఇలా విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం నెలకొంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చింది. పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో మొదలైన ఈ పథకం తరువాతి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, నేటికీ ఎదుర్కొంటూనే ఉంది. వైఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఆయన మరణం తరువాత రోశయ్య హాయంలో కొంతకాలం ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం కోసం అప్పట్లో ఈ పథకం కొ?సం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ 45 రోజుల్లోపే ప్రవేటు ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేసేవారు. అప్పట్లో ఐఎఎస్ అధికారి బాబు ప్రత్యేక చొరవతో ఆసుపత్రులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు. 2014 తరువాత పరిస్దితులు పూర్తిగా మారిపోయాయి. పెరుగుతున్న వేతనాలు, ఆసుపత్రి నిర్వహణ వ్యయం దృష్టిలో పెట్టుకుని ప్రతీ రెండేళ్లకోసారి రివ్యూచేసి , 20శాతం వైద్య సేవల ఖర్చు పెంచాలని ప్రవేటు ఆసుపత్రులు చేసిన వినతిని పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం , ఖచ్చితంగా పెంచుతామని హామీ ఇచ్చింది. అది మొదలు నేటి వరకూ ఒక్కసారి కూడా వైద్యసేవల ఖర్చు పెంపుపై కనీసం రివ్యూ చేసిన దాఖలాలు లేవు. 20శాతం కాదుకదా, పైసా కూడా పెంచిన పరిస్దితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఆరోగ్యశ్రీపై కనీసం ఒక్కటంటే ఒక్క సమీక్ష నిర్వహించలేదని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోపిస్తున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయిన నెట్ వర్క్ ఆసుపత్రుల సమస్యలు కనీసం పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడలేదంటున్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కొంత వరకూ నిధులు విడుదల చేశారు. గత రెండేళ్లుగా పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం మానేశారు. ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లుగా వైఎస్ హాయం తరువాత నెమ్మదిగా ఆరోగ్యశ్రీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైయ్యిందనేది వాస్తవం.ఒకప్పుడు 20శాతం ఉచితంతో మొదలైన ఆరోగ్యశ్రీ తరువాత కాలంలో బిపిఎల్ లబ్దిదారులకు 80శాతం ఉచితం వైద్యం అందిస్తున్నాం. ఇలా దాదాపు పూర్తి స్దాయిలో క్రెడిట్ పై వైద్యసేవలు అందించడం, 1400 కో?ట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్దితిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలివేస్తున్నామని చెబుతున్నాయి నెట్ వర్క్ ఆసుపత్రులు. రెండు రోజులుగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై నెట్ వర్క్ ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ, గత ప్రభుత్వం నెలకు 50 కోట్ల రూపాయాలు మాత్రమే నిధులు విడుదల చేసింది, మేము 100 కోట్లు ఇస్తున్నాం. దయచేసి అర్థం చేసుకోండి. మీకు ఇచ్చిన అవకాశం మిస్ యూజ్ చేసుకోవద్దంటూ చెప్పారు.

# ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నుంచి ఎందుకు వెళ్లిపోతోంది?


హైదరాబాద్, సెప్టెంబర్ 20, హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలంగా మెట్రో రైల్ ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది.. సేవల విషయంలోనూ సమర్థవంతంగా వ్యవహరిస్తోంది. అయితే అటువంటి సంస్థ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని వ్యాఖ్యానించడం సంచలనం కలిగిస్తోంది. దీనికి తోడు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కేటీఆర్ ముడుపుల వల్లే ఎల్ అండ్ టీ మెట్రో నుంచి వెళ్ళిపోతోందని ఆరోపించారు. దీంతో ఎల్ అండ్ టీ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది..మెట్రో ప్రాజెక్ట్ నుంచి పదేపదే వెళ్ళిపోతామని ఎల్ అండ్ టీ చెబుతుండడం పట్ల రేవంత్ ప్రభుత్వం కూడా సీరియస్ గానే దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. పదేపదే వెళ్ళిపోతామని చెబితే.. దానికి తాము సరే అంటామని ప్రభుత్వం చెప్పినట్టు తెలుస్తోంది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి.. నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి దశ కూడా తామే నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది.. అప్పులు, వడ్డీలు అధికంగా ఉన్నాయని ఎల్ అండ్ టీ చెబుతుండగా.. ఇచ్చిన ఆస్తులు నిర్వహణ సరిగా లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. అంతర్గతంగాను మెట్రో రైలు నిర్వహణ తనకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని ఎల్ అండ్ టీ అంతర్గతంగా వ్యాఖ్యానించింది. లేఖలు కూడా రాసింది.. మరోవైపు రెండోదశ నిర్మాణానికి సంబంధించి మొదటి విడతలో 24,259 కోట్లు, రెండవ విడుదల 19,450 కోట్లతో ప్రభుత్వమే విస్తరణ చేపడుతుందని ఇటీవల ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.హైదరాబాదులో మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను మెట్రో రైలు తో అనుసంధానించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇంతటి భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టిన ప్రభుత్వం.. మొదటి విడత నిర్వహణను చేతుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది ఉండదని భావిస్తోంది. అయితే ప్రభుత్వం తానంతట తానుగా ఆ ప్రతిపాదన పెట్టదని.. ఒకవేళ ఎల్ అండ్ టీ ఓకే అంటే మాత్రం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలే మెట్రో రైలు వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే దీనికోసం ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ మదిలో ఉంది. నిధుల సమీకరణ కూడా దీనికోసం పనికి వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎల్ అండ్ టీ కి కేటాయించిన ఆస్తుల విషయంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆస్తుల నిర్వహణ కూడా ప్రభుత్వం చేతికి వస్తే ఆర్థికంగా భారం కూడా ఉండదని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో మెట్రో నిర్వహణ ఆర్థిక భారం అవుతుందని. ప్రాజెక్టు కోసం భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆర్థిక లాభాలు అనుకున్న స్థాయిలో లభించడం లేదని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలనీ, ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ను ఏర్పాటు చేయాలని కోరింది. ఎందుకు భారం అవుతోంది? హైదరాబాద్ మెట్రోను నిర్మించడానికి ఒడు సుమారు 20,000 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టింది. ప్రాజెక్టు ప్రారంభ దశలో మంచి ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. కానీ వాస్తవంలో కొన్ని ప్రధాన సమస్యలు తలెత్తాయి. కోవిడ్ ప్రభావం ? మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పడిపోయింది. ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు. ఆపరేషనల్ ఖర్చులు ఎక్కువ ? మెట్రో నడపడం, సిబ్బందికి వేతనాలు,

విద్యుత్ ఖర్చులు, నిర్వహణా వ్యయాలు అన్నీ భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గ ప్రయాణికులు ? రోజుకు 10?12 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. కానీ ఇప్పటికీ 5?6 లక్షల మందికి మించి ప్రయాణికులు లేరు. రుణ భారం ? ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులు, వాటిపై వడ్డీలు కంపెనీకి భారమవుతున్నాయి. ఈ కారణాల వల్లకి నిర్వహణలో ఆర్థిక ఒత్తిడి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టు పూర్తిగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌లో నడుస్తోంది. ఇందులో ప్రభుత్వాలు భూసేకరణ, అనుమతులు, పాలసీ మద్దతు వంటి సహకారం అందించాయి. కానీ ఆర్థికపరంగా మొత్తం బాధ్యతదే. ఇప్పుడు పరిస్థితులు మారడంతో, కోరుతుంది. నిర్వహణను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే భాగస్వాములుగా ఉండాలి. దీని ద్వారా ప్రాజెక్టు కొనసాగింపు, అభివృద్ధి సజావుగా సాగుతుంది. ఒక ప్రత్యేక వాహకం ఏర్పాటు చేస్తే అనేక లాభాలు ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం ? ప్రభుత్వాల మద్దతుతో నిధులు సమకూరుతాయి. పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రాధాన్యం ? లాభాల కంటే ప్రజా సేవలకు ప్రాముఖ్యత ఉంటుంది. విస్తరణ సులభతరం ? భవిష్యత్‌లో కొత్త కారిడార్లు, లింకులు సులభంగా నిర్మించవచ్చు. ప్రజల నమ్మకం పెరుగుతుంది ? ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల మెట్రో సేవలపై విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో పరిష్కార మార్గాలు. హైదరాబాద్ మెట్రో దీర్ఘకాలంలో.. విజయవంతం కావాలంటే కొన్ని చర్యలు అవసరం. ప్రయాణికుల సంఖ్య పెంచడం ? బస్సులు, మెట్రో, ఓటూ మధ్య ఇంటిగ్రేషన్ బలోపేతం చేయాలి. రాజకీయ మద్దతు ? కేంద్రం, రాష్ట్రం కలిసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి. ఆదాయ వనరుల విస్తరణ ? టికెట్ ధరల కంటే, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్‌ల ద్వారా ఆదాయం పెంచాలి. సాంకేతికత వినియోగం ? స్మార్ట్ కార్డ్, మొబైల్ యాప్‌లు, డిజిటల్ టికెట్టింగ్ ద్వారా సౌకర్యాన్ని పెంచాలి. హైదరాబాద్ మెట్రో నగరానికి ప్రాణాధారం వంటిది. కానీ దాని నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్‌లో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది. ఒడు లేఖ ద్వారా వచ్చిన సంకేతం స్పష్టమే ? ఒక ప్రైవేట్ కంపెనీకి మాత్రమే ఇది భారం అవుతోంది. కాబట్టి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఏర్పాటు చేస్తే, మెట్రో ప్రాజెక్టు మరింత స్థిరత్వం పొందుతుంది.

# తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుడు,సంఘ సంస్కర్త గురజాడ

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )గురజాడ అప్పారావు ప్రముఖ రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. గానూ భావించే ఆ రోజుల్లో అతను ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు కవి శేఖర అనే బిరుదు కూడా ఉందిగురజాడ అప్పారావు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకడు. విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబర్ 21 అప్పారావు జన్మించాడు. తండ్రి వెంకట రామదాసు, తల్లి కౌసల్యమ్మ. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కం నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించాడు . 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించాడు.గురజాడ యొక్క ముఖ్య వ్యాఖ్యలు అన్నదమ్ముల వలెను జాతులు, మతములన్నియు మెలగవలెనోయ్ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది.ఈసురోమని మనుజులుంటే దేశమేగతి బాగుపడునోయ్.ఒపీనియన్స్ అప్పుడప్పుడు ఛేంజ్ చేసుకోకపోతే పొలీటీయన్ కానేరడోయ్.చెట్టపట్టాల్ పట్టుకొని దేశస్థులంతా నడువవలెనోయితిండికలిగితే కండ కలదోయ్..కండ కలవాడేను మనిషోయ్. దేశమనియెడి దొడ్డ వృక్షం, ప్రేమలను పూలెత్తవలెనోయ్. పెళ్ళిళ్ళలో చూపించే ఒక్క జాతకమూ నిజం కాదుమం



దగించక ముందు అడుగేయి, వెనుకపడితే వెనెకోనోయ్మతం వేరైతేను యేమోయ్, మనసు వొకటై మనుషులుంటేమనం చేస్తే లౌక్యం, అవతలి వాళ్ళు చేస్తే మోసం.వట్టిమాటలు కట్టి పెట్టోయ్, గట్టి మేలు తలపెట్టోయ్వ్యర్థ కలహం పెంచబోకోయ్ కత్తి వైరం కాల్చవోయ్సొంత లాభము కొంత మానుకు, పొరుగువాడికి సాయపడవోయిఅందం తొందరగా కంటికి పాతబడి పోతుంది. సౌశీల్యానికి మాత్రమే ఎప్పుడూ నశించని ఆకర్షణ వుంటుంది. తిండికలిగితే కండ కలదోయ్..కండ కలవాడేను మనిషోయ్.ఈసురోమని మనుజులుంటే దేశమేగతి బాగుపడునోయ్.గురజాడ పై చేసిన వ్యాఖ్యలు గురజాడ 1915 లో చనిపోలేదు, అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించాడు-- దేవులపల్లి కృష్ణశాస్త్రికవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ -- శ్రీశ్రీ

# సురేఖ,వివేక్ ల పంచాయితీ

అదిలాబాద్, సెప్టెంబర్ 20, తెలంగాణలో ఇద్దరు మంత్రుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. తనకు సంబంధం లేని అటవీశాఖ అధికారులతో ఓ మంత్రి సమీక్ష నిర్వహించడం వివాదానికి దారితీసింది. తనకు తెలియకుండా తన శాఖ అధికారులతో మరో మంత్రి సమీక్ష జరపడం ఏమిటని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు తనకు చెప్పకుండా అటవీ శాఖ అధికారులతో వివేక్ సమీక్ష చేయడంపై ఆమె సీఎంఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణకు చెందిన మంత్రి వివేక్ తన నియోజవర్గంలోని అటవీ భూముల మీదుగా వెళుతున్న రహదారులకు అటవీ క్లియరెన్స్, పోడు భూముల సమస్యలపై అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధి, గనుల శాఖ మంత్రికి అటవీ శాఖతో సంబంధమేంటని కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అటవీ శాఖ అధికారులపై మంత్రి మండిపడినట్లు తెలిసింది.చెన్నూరు నియోజకవర్గంలోని పోడు భూములకు సంబంధించి కొన్నిరోజుల క్రితం సచివాలయంలో వివేక్ సమీక్ష నిర్వహించినట్లు తెలిసింది. పీసీసీఎఫ్ సువర్ణ, ఆ సమీక్ష నిర్వహించిన మంత్రికి చెందిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఈ విషయం మంత్రి కొండా సురేఖకు తెలియడంతో ఆమె అసహనానికి గురయ్యారు. -- మంత్రి కొండా సురేఖకు చెప్పకుండా సమీక్ష చేయడంతో వివాదం నెలకొంది. అటవీ శాఖ హెచ్ఓడీగా ఉన్న పీసీసీఎఫ్‌ను నేరుగా పిలవడమంటే మొత్తం శాఖకు సంబంధించిన ఉన్నతాధికారినే పిలిచినట్టు అవుతుందని కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జిల్లా, నియోజకవర్గానికి సంబంధించిన అంశాలైతే అక్కడి అధికారులను మాత్రమే సమావేశానికి పిలవాల్సిందని కొండా పేర్కొన్నట్టు సమాచారం. దీనిపై ఆమె సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత ముదిరింది. మరోవైపు సదరు మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి సంబంధించిన అటవీ అంశాలు కావడం మూలంగానే ఆ అధికారులతో మాట్లాడానని వివేకా అన్నట్లు సమాచారం. మరోవైపు మంత్రి కొండా సురేఖ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారుల తీరునూ తప్పుబట్టారు. కాలుష్య నియంత్రణ బోర్డుకు సంబంధించిన సమీక్షకు హాజరైన అధికారులు, సరిగా వివరాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అటవీ శాఖ ఉన్నతాధికారుల తీరుపైనా కొండా సురేఖ మండిపడటం చర్చనీయాంశంగా మారింది. కాగా -- సీఎం రేవంత్ దగ్గర పంచాయతీకి ఫుల్‌స్టాఫ్ పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది

# రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో...

నల్గొండ సెప్టెంబర్ 20,కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు.నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు

# జగన్ చుట్టూ చక్రబంధం



విజయవాడ, సెప్టెంబర్ 20,వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

# బ్లాక్ ను వైట్ గా మనీ

## లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ంఖూఃఅఒ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ాామి తెలిపింది. 3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాపులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇఆ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

# భర్తను హత్య చేసిన భార్య

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో దారుణం జరిగింది. భర్తను భార్య దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. రామారావుకాలనీలో ఉండే రామన్న (40) తాగి గొడవ చేస్తున్నాడని భార్య రవణమ్మ, ఆమె తమ్ముడు ఈశ్వర్ రోకలిబండతో కొట్టి చంపారు. రమణమ్మ, ఈశ్వర్లు అనుమానంతో విచారించగా విషయం బయటపడింది. బి.కొత్తకోట వద్ద హంద్రీనీవా కాలువలో పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేశారు.

# విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలు

కాకినాడ, సెప్టెంబర్ 20, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొస్తున్నాయి.. అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న సమయంలోనే మరికొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మిస్ అవ్వడం సంచలనంగా మారింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా అనగానే ఇటీవల కాలంలో ఆక్వాసాగు విపరీతంగా పెరిగింది.. ముఖ్యంగా తీరగ్రామాల్లో అయితే ఈ సాగు వైపు అనేక మంది రైతులు మళ్లుతున్నారు..ఆక్వాసాగుకు ఖచ్చితంగా ఏరియేటర్లు అవసరం కాగా వాటిని తిప్పేందుకు, ఇతర నీటి అవసరాలకు విద్యుత్తు వినియోగం తప్పని సరి అయ్యింది.. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు ఈ పరిస్థితి వరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఆక్వా చెరువుల నిర్వహణకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్తును అందిస్తుండగా అనధికార ఆక్వాసాగుకు నిభందనలు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిన కనెక్షన్లు పొంది ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలోనే ఆవాస ప్రాంతాల వద్దనున్న ట్రాన్సఫార్మర్లను సైతం మాయం చేసి గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువుల వద్ద లక్షల రూపాయలు తీసుకుని అడ్డగోలుగా ఏర్పాటు చేస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొచ్చి మాయం అవుతున్నాయని ఎవ్వరిని కదిపినా ఎటకారంగా మాట్లాడుతున్నారు..మరి ఏమయ్యుంటాయి..? అని ప్రశ్నిస్తే కంచే చేను మేస్తొందేమో అని సమాధానం చెబుతున్నారు.. ఇలా విద్యుత్తు శాఖల్ మాత్రం అవినీతి అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న క్రమంలోనే అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న అబ్బిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సుమారు 6 నెలలు పాటు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వగా ఇటీవలే స్థానికంగా ఉన్న జనసేన వార్డు మెంబర్ చందాల సతీష్ కు అనుమానం రావడంతో స్థానిక లైన్‌మేన్ పి.శ్రీనివాసరావును ఆరా తీయగా నీళ్లు నమిలాడని, ఆతరువాత తేరుకుని ఏఈ సుగుణ తీసి వేరే చోట వేయమంటే వేశామని చెప్పుకొచ్చాడని ఆయన తెలిపాడు. ఇదే తరహాలో పలు చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తీసివేసి వేరేచోటుకు తరలించినట్లు ట్రాన్స్ కో సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ఆవాస ప్రాంతాలనుంచి ఆక్వాచెరువుల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా మార్చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని ఆక్వా అవసరాలకు తాత్కాలికంగా తరలించుకుపోతున్నారని, ఈ చర్యల వల్ల విద్యుత్తుశాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో భవన సముదాయంలో ఏకంగా ఏడు 5 స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయి వాటి స్థానంలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టారని, దీనిపై అధికారుల విచారణ ఇప్పటికీ నిగ్గు తేలడం లేదు.సరిగ్గా అబ్బిరెడ్డివారి కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా పక్కాగా ఆక్వా చెరువుల వద్దకే తరలించుకుపోయారని, ఈ విషయం బట్టబయలవ్వడం వల్లనే కొత్త కథలకు తెరలేపుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అయితే విద్యుత్తుశాఖ అధికారులు మాత్రం వేరే చోట లో వోల్టేజీ సమస్యలున్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని చెప్పుకొస్తుండగా అవి ఎక్కడ ఏర్పాటు చేశారో తెలపాలని అడుగుతుంటే మాత్రం నీళ్లు నములుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. త్వరగా విచారణ చేసి ట్రాన్స్‌ఫార్లర్లు తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆంధ్ర వర్సెస్ కర్ణాటక...


## కంపెనీల వార్...

విజయవాడ, సెప్టెంబర్ 20,ఏపీకి పెట్టుబడులు తెచ్చే పనిలో ఉన్నారు మంత్రి నారా లోకేష్. రెండు రోజుల కిందట ఆయన లండన్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని ఓ కంపెనీ సీఈఓ రోడ్ల సమస్యపై చేసిన ట్వీట్ పెద్ద చర్చకు దారితీసింది. ఆ సీఈవో ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్. విశాఖకు రమ్మని ఆహ్వానించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్. బ్లాక్మెయిల్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు లోకేష్ సైతం కౌంటర్ ఇచ్చారు. తాము ప్రజల సమస్యలను పట్టించుకుంటామంటూ ఘాటుగానే రియాక్ట్ అయ్యారు నారా లోకేష్. ప్రస్తుతం ఇదో వైరల్ అంశంగా మారింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. ఏపీలో కూటమి అధికారంలో ఉంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు అయినా మంచి వాతావరణం నడుస్తూ వచ్చింది. అటువంటిది కర్ణాటక డిప్యూటీ సీఎం వర్సెన్ ఏపీ మంత్రి అన్నట్టు వ్యవహారం మారింది.బెంగళూరులోనిబ్లాక్ బక్ అనే కంపెనీ సీఈవోగా రాజేష్ యా బాజీ ఉన్నారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు దొమ్మారం రేపుతోంది. ఆయన ఇచ్చిన ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్. సదరు కంపెనీని విశాఖకు ఆహ్వానించారు. బెంగళూరులో వర్షాలు, రోడ్ల వ్యవహారంపై జాతీయస్థాయిలో చర్చ సాగుతోంది. రాజేష్ యాబాజీ తన ట్వీట్లో ' గతంలో ఇంటి నుంచి ఆఫీస్కు వెళ్లి రావడం సులభంగా ఉండేది. ఇప్పుడు కఠినంగా ఉంది. మా కంపెనీ ఉద్యోగులు ఆఫీస్ కు రావాలంటే గంటన్నర సమయం పడుతోంది. రోడ్లన్నీ గుంతలు, దుమ్ముతో నిండి ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. మేము ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని అనుకుంటున్నాం' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ పై మంత్రి నారా లోకేష్ స్పందించారు.' హాయ్ రాజేష్.. నేను మీ కంపెనీని విశాఖకు మార్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాను. దేశంలోనే విశాఖ పరిశుభ్రమైన నగరాల్లో ఒకటి. అక్కడ మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. మహిళలకు సైతం సురక్షిత నగరంగా గుర్తింపు ఉంది. నాకు డిఎం పంపండి' అంటూ ట్వీట్ చేశారు. ఇప్పుడు అదే తెలుగు రాష్ట్రాల మధ్య వివాదంగా మారింది.అయితే తాజాగా దీనిపై స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు, బ్లాక్ మెయిల్స్ కు పట్టించుకోదంటూ కామెంట్ చేశారు. బెంగళూరులో ప్రపంచ స్థాయి సంస్థలు ఉన్నాయని.. ఇప్పటికే తమ ప్రభుత్వం 1100 కోట్ల రూపాయలతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బెంగళూరులో గుంతలు పూడ్చడానికి, రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేసేందుకు నవంబర్ వరకు డెడ్ లైన్ విధించిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే డీకే శివకుమార్ కామెంట్స్ చేసిన తర్వాత మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్ చేశారు.' మిగిలిన రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్కు ఉన్న తేడా అదే.. మా ప్రజల నిజమైన సమస్యలను బ్లాక్ మెయిల్ గా కొట్టిపారేయలేం.. వాటిని మర్యాదపూర్వకంగా శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం' అన్నారు నారా లోకేష్. బ్లాక్ మెయిల్ అనే పదాన్ని హైలెట్ చేశారు. దీంతో ఇది డీకే శివకుమార్కు కౌంటర్ అని ఎక్కువమంది భావిస్తున్నారు. మొత్తానికైతే రెండు రాష్ట్రాల మధ్య ఇప్పుడు ఈ సరికొత్త వార్ నడుస్తోంది.

# నేడు అంతర్జాతీయ శాంతి దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి యేటాది సెప్టెంబరు 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా జరుపుతుంటారు. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు 1982 సెప్టెంబరు 21వ తేదీ నుంచి ఈ శాంతి దినోత్సవాన్ని జరుపుతూ వస్తున్నారు. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ




దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు లేకుండా శాంతియుత జీవనానికే ప్రజానీకం మొగ్గుచూపుతోంది. శాంతి దినోత్సవం రోజున కపోతాలు (తెల్లని పావురాలు) ఎగురవేసి శాంతిపట్ల తమకున్న విశ్వాసాన్ని తెలియజేస్తుంటారు అనేక దేశాధినేతలు. వ్యక్తులు, సంస్థలు, దేశాలు ప్రపంచ శాంతికోసం తమ వంతు ప్రయత్నాలు, ఆచరణీయ కార్యక్రమాలు చేపట్టడానికి అంతర్జాతీయ శాంతి దినోత్సవం పాటిస్తారు. ప్రపంచంలో ఉన్న అన్ని ఖండాల నుంచి చిన్నారులు పంపిన నాణాలను కలిపి విరాళంగా వచ్చిన మొత్తంతో అసోసియేషన్ ఆఫ్ జపాన్ వారు ఐరాసకు ఒక గంటను బహూకరించారు. న్యూయార్క్‌లోని ఐరాస కేంద్ర కార్యాలయం ఆవరణలోని వెస్ట్‌కోర్ట్ తోటలో ఈ గంటను ఏర్పాటుచేశారు. ఏటా శాంతి దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలను ఈ గంటను మోగించిన తర్వాత దీని సమీపంలోనే నిర్వహిస్తారు. దేశాలు, జాతులు, సమూహాలు తీవ్ర ఘర్షణల్లో మునిగి తేలుతున్నప్పటికీ ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కాల్పుల విరమణ ప్రకటిస్తూ శాంతికోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచానికి శాంతిని ప్రబోధించేలా శాంతి గంటను మోగిస్తారు. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా ఒక తీర్మానం సమర్పించింది. దాని ప్రకారం ఏటా సెప్టెంబర్ 21వ తేదిన ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది.

# నాలుగు మంచి మాటలే... లెక్క

విశాఖపట్టణం, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు తెలిసి వచ్చింది. జాతీయ స్థాయిలో బీజేపీ బలంగా ఉందని భావించిన చంద్రబాబు ఆ పార్టీకి దూరమయ్యే ఆలోచనలు ఇకపై చేయకపోవచ్చు. ఇప్పటికే కూటమిలో నాలుగో సారి ఉండటంతో ఈసారి మాత్రం బీజేపీ నాయకత్వం పై చాల ఎక్కువ ప్రేమను ఒలకబోస్తున్నారేమిటో అన్నది తెలుగుదేశం పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. ఎందుకంటే.. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ ఇలా ప్రశంసలు కానీ, పొగడ్తలు కానీ చేయలేదు. కాకపోగా.. తనకంటే దేశంలో సీనియర్ రాజకీయ నేత ఎవరున్నారంటూ ప్రశ్నించిన సందర్భాలు.. సమావేశాల్లో అన్న వ్యాఖ్యలు ఇప్పుడు అస్సలు వినపడటం లేదు. గతంలో అనేక సార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం, ఆ తర్వాత విడిపోవడం వెంటవెటనే జరిగేది. కానీ ఈసారి అలా కాదు.. వీలుంటే మోదీ మీద నాలుగు మంచి మాటలు.. పార్టీపై కాసిని ప్రశంసలు కురిపిస్తున్నారు. దానికి ప్రధాన కారణం బీజేపీతో పెట్టుకుంటే తాము 2019 ఎన్నికలలో ఏమయ్యామో అర్థమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చక్రం తిప్పేవారు. నాడు వాజ్ పేయి హయాం నుంచి మొదలు పెడితే చాలా సార్లు ఆయన మాట హస్తినలో వేదంగా మారింది. కానీ ఈసారి కేంద్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరమయినా సరే కనీసం హస్తిన లో వేలు పెట్టేందుకు ఆయన ప్రయత్నం చేయడం లేదు. వీలుంటే తమ రాష్ట్రానికి కాసింత సాయం చేయమని అడుగుతున్నారే కానీ, ఎలాంటి బెదిరింపులు.. హెచ్చరికలు ఇప్పుడు చంద్రబాబులో కనిపించడం లేదు. . ఎందుకంటే తాను బీజేపీని వదులుకుంటే వెంటనే జగన్ కు ఆ పార్టీ మరింత దగ్గరవుతుంది. దానివల్ల రాజకీయంగా తాము నష్టపోతామని చంద్రబాబు భావించడం వల్లనేనన్నది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాటలు. అందుకే మోదీ వద్ద బెదిరింపులు.. హెచ్చరికలు పనిచేయవని, కేవలం బతిమాలి.. మెచ్చుకోలు మాటలు చెప్పి రాష్ట్రానికి అవసరమైన మూటలు తెచ్చుకోవడమే మంచిదని చంద్రబాబు నాయుడుకు నాలుగో సారి కాని అర్థం కాలేదని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రంలో ఏ సంక్షేమం జరిగినా దానికి కూటమి ప్రభుత్వంలో ఉన్న బీజేపీని కూడా నాలుగు ముక్కలు కొనియాడి తర్వాత కాని జనసేన, టీడీపీ ప్రస్తావన తేవడం లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి అన్న నినాదం అందుకోవడమేకాకుండా, ఇటీవల నెహ్రూపై చంద్రబాబు చేసిన విమర్శలు చూస్తే పార్టీనేతలే మా నేతలో ఎంత మార్పు అని ఆశ్చర్యపోతున్నారు.

# జగన్ కు అండగా నిలుస్తున్న మండలి

అమరావతి, సెప్టెంబర్ 20, ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పారు. శాసనసభకు హాజరుకావడం లేదని తేల్చేశారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వంతో తేల్చుకుంటామని చెబుతున్నారు. ప్రస్తుతం శాసనమండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ప్రతిపక్ష హోదా కూడా ఉంది. ఆ పార్టీకి చెందిన నేత శాసనమండలి చైర్మన్గా కూడా ఉన్నారు. అసెంబ్లీలో 164 సీట్లతో కూటమికి ఏకపక్ష బలం ఉంది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా అక్కడ లేదు. దీంతో సభకు వెళ్లేందుకు జగన్ వెనుకడుగు వేస్తున్నారు. ప్రతిపక్ష హోదాతో ముడి పెడుతున్నారు. శాసనమండలిలో మాత్రం తేల్చుకుంటామని చెబుతున్నారు. కానీ అదే శాసనమండలిని వైసిపి హయాంలో రద్దుకు ప్రయత్నించారు. కానీ అదే శాసనమండలి ఇప్పుడు వైసీపీకి దిక్కుగా మారింది.వైయస్సార్ కాంగ్రెస్పార్టీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో శాసనమండలిలో తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన బలం ఉంది. అప్పట్లో మండలి చైర్మన్గా టిడిపి నేత ఉండేవారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపి పావులు కదిపేది. బిల్లులు సైతం శాసనమండలిలో వీగిపోయేవి. మూడు రాజధానుల అంశానికి సంబంధించి బిల్లు కూడా శాసనమండలి ముందుకు వచ్చింది. అది కూడా వీగిపోవడంతో జగన్మోహన్ రెడ్డి దానిని ఒక సీరియస్ అంశంగా తీసుకున్నారు. 2020 జనవరిలో శాసనమండలిని రద్దుచేస్తూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని రూపొందించారు. అది శాసనసభలో నెగ్గింది. ఓటింగ్ నిర్వహించగా 133 మంది ఎమ్మెల్యేలు మండలి రద్దుకు అనుకూలంగా ఓటు వేశారు. దానిని కేంద్రానికి నివేదించారు. కేంద్రం వద్ద ఆ బిల్లు పెండింగ్లో ఉండిపోయింది. క్రమేపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం శాసనమండలిలో పెరిగింది. తర్వాత శాసనమండలి రద్దు అనే అంశాన్ని మరిచిపోయింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే ఇప్పుడు అదే శాసనమండలిని నమ్ముకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒకప్పుడు తాను రద్దు చేస్తాననుకున్న వ్యవస్థ ఇప్పుడు దిక్కు అయింది. శాసనమండలి చైర్మన్ తమ పార్టీ వారే కావడం.. శాసన మండలి లో వైసీపీ పక్ష నేతగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరో ఏడాది వరకు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పరవాలేదు. తరువాతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. అయితే నాడు జగన్ నిర్ణయం తప్పు అని జగన్ ఒప్పుకున్నట్లు అయ్యింది. అప్పుడే శాసనమండలి రద్దు చేసి ఉంటే అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా పోయేది. గతంలో ఎన్టీఆర్ కూడా ఏకంగా శాసనమండలిని రద్దు చేశారు. మళ్లీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పునరుద్ధరించారు. కనీసం తన తండ్రి పునరుద్ధరించారన్న వ్యవస్థను రద్దు చేయాలని చూశారు జగన్మోహన్ రెడ్డి. కానీ తన తండ్రి పునరుద్ధరించిన శాసనమండలి ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి దిక్కు అయింది. అందుకే అంటారు రాజకీయాల్లో దూకుడు నిర్ణయాలు పనికి రావని. శాసనమండలిని రద్దు చేస్తానని జగన్ ఆరాటపడ్డారు కానీ.. అదే శాసనమండలి ఇప్పుడు ఆయనకు దిక్కుగా మారడం నిజంగా గుర్తించాల్సిన అంశం.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన సిట్ సోదాలు

అమరావతి,ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్కు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు.

# రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా?



శీతాకాలం కావడంతో రాత్రివేళ వెచ్చగా ఉండేందుకు అందరూ స్వెటర్లు ధరించి నిద్రపోతుండటంతోపాటు మరికొందరు కాళ్లకు సాక్సులు వేసుకుంటుంటారు. చలి నుంచి రక్షించుకోవడానికి, వెచ్చదనం నుంచి తప్పించుకొని హాయిగా నిద్రపోవడానికి అందరూ ఇలాగే చేస్తుంటారు. అయితే ఈ పద్ధతి అనారోగ్యానికి దారితీస్తుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రలేమి తీవ్రమవుతుంది రాత్రివేళ స్వెటర్ వేసుకొని పడుకుంటే శరీరం అధికంగా వేడెక్కుతుంది. దీని వల్ల నిద్రలో ఇబ్బందులు, చెమటలు పట్టడం, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే రక్త ప్రసరణ సమస్యలు కూడా వస్తాయి. బిగుతుగా ఉన్న స్వెటర్ వల్ల రక్త ప్రసరణ సరిగా జరగక, చేతులు, కాళ్ళలో తిమ్మిరి వచ్చే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఊపిరితిత్తులకు తగినంత గాలి అందక, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. స్వెటర్ వల్ల చర్మం ఊపిరి పీల్చుకోవడం కష్టమవడంతోపాటు దురద, దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వల్ల నిద్రలో గడబిడ, నిద్రలేమి తలెత్తే అవకాశం ఉంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, రాత్రిపూట స్వెటర్ వేసుకుని పడుకోవడం వల్ల గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తేలింది "క్యాన్సర్లను మట్టుపెట్టే ఈ పండు రోజుకు ఒకటి తినండి.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే!" శారీరక సమస్యలు తలెత్తుతాయి చలికాలంలో వెచ్చగా ఉండాలనే కోరిక అందరికీ ఉంటుంది. కానీ, రాత్రిపూట స్వెటర్ వేసుకుని పడుకోవడం వల్ల కలిగే నష్టాలను గమనించాలి. నిద్రవేళలో తేలికపాటి దుస్తులు ధరించడం మంచిది. చలి ఎక్కువగా ఉంటే, దుప్పటిని బాగా కప్పుకోవాలి. మార్కెట్ లో తేలికగా ఉండి, వెచ్చదనాన్ని కలిగించే దుప్పట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటినైనా వాడొచ్చని సూచిస్తున్నారు. మనం రాత్రిపూట నిద్రపోయే సమయంలో శరీరం ఒక ప్రత్యేక పద్ధతిలో పనిచేస్తుంటుంది. వెచ్చిన బట్టలు ధరించి నిద్రపోవడంవల్ల ఈ పద్ధతి దెబ్బతిని శారీరక సమస్యలు తలెత్తుతాయి. నిద్ర నాణ్యతను, రక్త ప్రసరణను, చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. స్వెటర్ ధరించి నిద్రపోయే అలవాటుంటే వెంటనే మానుకోవాలని సూచిస్తున్నారు.

# క్యాన్సర్లను మట్టుపెట్టే ఈ పండు రోజుకు ఒకటి తినండి.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే!





కివి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి పోషకాల గని. వీటిలో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. కివి పండ్లను తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది మరియు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. 1. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కివి పండ్లలో విటమిన్ సి అత్యధికంగా ఉంటుంది. ఒక కివి పండులో రోజువారీ సిఫార్సు చేసిన విటమిన్ సి మోతాదు దాదాపుగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి , శరీరంలోని కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. "ఒక టూత్ బ్రష్ ఎన్నిరోజులు వాడాలో తెలుసా?" 2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది : కివి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కివిలో యాక్టినిడిన్ అనే ఎంజైమ్ కూడా ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి , జీర్ణక్రియను సులభతరం చేయడానికి సహాయపడుతుంది.వైరస్ మీకు రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" 3. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది : కివి పండ్లలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన ప్రమాద కారకం. కివి పండ్లలోని ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 4. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : "చికెన్ పాయ, మటన్ పాయ తింటున్నారా?.. ఇది తెలుసుకోండి!" కివి పండ్లలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం, ఇది చర్మాన్ని యవ్వనంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, ఇవి వృద్ధాప్యానికి , చర్మ నష్టానికి కారణమవుతాయి. 5. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది : కివి పండ్లలో లుటీన్ , జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత (ఒఒఆ) , కంటిశుక్లం వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 6. నిద్రను మెరుగుపరుస్తుంది : కివి పండ్లలో సెరోటోనిన్ ఉంటుంది, ఇది నిద్రను ప్రోత్సహించడానికి సహాయపడే న్యూరోట్రాన్స్మిటర్. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల నిద్ర నాణ్యత , నిద్ర వ్యవధి మెరుగుపడుతుంది. 7. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది: కివి పండ్లలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు , దగ్గు తగ్గుతాయి. 8. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది : కివి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు , ఇతర ఫైటోకెమికల్స్ ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుంది. 9. బరువు నిర్వహణకు సహాయపడుతుంది: కివి పండ్లలో కేలరీలు తక్కువగా మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి లేదా బరువును నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు మంచి ఆహారం. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది అతిగా తినడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. 10. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది : కివి పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచవు. ఇది మధుమేహం ఉన్న వ్యక్తులకు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి మంచి ఆహారం. కివి పండ్లను ఎలా తినాలి? కివి పండ్లు పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.కివి పండ్లను తొక్కతో సహా తినవచ్చు. తొక్కలో కూడా ఫైబర్, పోషకాలు ఉంటాయి. మీరు కివి పండును సగానికి కోసి చెంచాతో తినవచ్చు లేదా ముక్కలుగా కట్ చేసి సలాడ్లలో లేదా స్మూతీలలో ఉపయోగించవచ్చు. రోజుకు 1-2 కివి పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది.

# శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!

ఆరోగ్యంగా ఉండాలని భావించే వారు మన ఆరోగ్యానికి దోహదం చేస్తే ఎన్నో పదార్థాలు మన కళ్ళముందే ఉన్నాయి అనే విషయం గమనించాలి. అటువంటి ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలలో శొంఠి ఒకటి. శొంఠి పొడి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దీనిలో ఉండే ఔషధ గుణాలు మనల్ని అనేక రోగాల నుంచి కాపాడతాయి. ఇక అటువంటి అనేక ప్రయోజనాలను చేకూర్చే శొంఠి పొడి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. శొంఠి తో ఫుల్ ఆరోగ్య ప్రయోజనాలు శొంఠి ఆయుర్వేదం మనకు ప్రసాదించిన అత్యంత పురాతనమైన మసాలా దినుసు పచ్చి అల్లాన్ని ఎండబెడితే తయారయ్యేదే శొంఠి. ఇక ఈ శొంఠి పొడి చేసుకుంటే దానిని ప్రతిరోజు మనం క్రమ పద్ధతిలో ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరానికి ఊహించని మేలు కలిగిస్తుంది. ముఖ్యంగా శొంఠి మన బరుగును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. "మూత్రంలో అతి నురగ... కారణాలివే, నిర్లక్ష్యం చేస్తే తీవ్రనష్టం!'' బరువును తగ్గించటం మాత్రమే కాదు ఇమ్యూనిటీ బూస్టర్ గా శొంఠి పొడిలో జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలు ఉండటం వల్ల అది మన జీవక్రియ రేటును పెంచి కొవ్వును కరిగించడానికి సహాయం చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, బరువును తగ్గించడంలో శొంఠి గణనీయమైన పాత్రను పోషిస్తుంది. శొంఠి పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ పెంచడంతో పాటుగా నొప్పులు, వాపులు నుండి ఉపశమనం కలిగిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే శొంఠి శొంఠి అనేక ఇన్ఫెక్షన్లు, వైరస్ల దాడి నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. మన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి



సమస్యలను శొంఠి తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మైగ్రేన్ వంటి నొప్పుల తీవ్రతను కూడా శొంఠి తగ్గిస్తుంది. శొంఠి చేస్తుంది మీ శరీరంలో అద్భుతం గోరువెచ్చని నీటిలో ఒక చెంచా శొంఠి పొడి కలుపుకుని తాగడం వల్ల మన జీవ క్రియ మెరుగుపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. మన చర్మాన్ని మరమ్మత్తు చేయడంలోనూ రక్షించడంలోనూ ఉపయోగపడుతుంది. ఇన్ని విశేషమైన గొప్ప గుణాలు ఉన్న శొంఠి ప్రతి ఒకరి ఇంట్లో ఖచ్చితంగా ఉండవలసిన దివ్య ఔషధం. ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకుంటే ఇది మన శరీరంలో అద్భుతమైన మార్పులకు కారణం అవుతుంది.


# స్మార్ట్ ఫోన్ల లోకంలో మైమరచిపోతున్నారా? మతిమరుపు వస్తుంది జాగ్రత్త!




ప్రస్తుత కాలంలో స్మార్ట్ ఫోన్ మన జీవితంలో అంతర్భాగం అయిపోయింది. స్మార్ట్ ఫోన్ లేకపోతే నిమిషం కూడా గడవని పరిస్థితి ఉంది. ఒక గంట సేపు ఫోన్ చేతిలో లేకపోతే విలవిలలాడుతున్న పరిస్థితి కనిపిస్తుంది. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమకు తెలియకుండానే ఫోన్ కు అడిక్ట్ అవుతున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగంతో కొత్త సమస్య ఒక్క క్షణం ఫోన్ లేని లైఫ్ ను ఊహించుకోలేకపోతున్నారు. ఇక భోజనం చేస్తూ కూడా ఫోన్లలో చూసేవారు లేకపోలేదు. అర్ధరాత్రి దాకా మొబైల్ ఫోన్లలో తల పెడుతున్న వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే స్మార్ట్ ఫోన్లు అధికంగా ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగంతో మరో కొత్త సమస్యను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ంశ్రీబనీ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?" స్మార్ట్ ఫోన్ వినియోగంపై లేటెస్ట్ షాకింగ్ సర్వే తాజాగా అమెరికాలో జరిపిన సర్వేలో అమెరికన్లు స్మార్ట్ ఫోన్ ను రోజుకు సగటున 344 సార్లు అంటే ప్రతి నాలుగు నిమిషాలకు ఒకసారి చూస్తున్నారని సర్వేలో పేర్కొన్నారు. పదే పదే సెల్ ఫోన్ చెక్ చేయడం వల్ల, నోటిఫికేషన్ రాకున్నా ఊరికే మొబైల్ ఫోన్ తీసి చూస్తూ ఉండడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని చెబుతున్నారు. మైండ్ ఫోన్ మీద తప్ప మరే ఇతర పని మీద పూర్తి స్థాయిలో లగ్నం కావటం లేదని గుర్తించారు. స్మార్ట్ ఫోన్ వినియోగంతో మెదడు పనితీరుపై ఎఫెక్ట్ ఎప్పుడు స్మార్ట్ ఫోన్ చేతిలో పట్టుకొని చూసే వారికి కొత్త రకం సమస్యలు వస్తున్నట్టుగా కూడా గుర్తించారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగంతో మెదడులో చురుకుతనం తగ్గిపోతుందని గుర్తించారు. స్మార్ట్ ఫోన్లపై ప్రతి ఒక్క విషయానికి ఆధారపడడం వల్ల వారిలో జ్ఞాపకశక్తి క్షీణిస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. దాని కారణంగా ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగంపై నిపుణుల సలహా ఇక స్మార్ట్ ఫోన్ వినియోగించాలనుకునేవారు అవసరం మేరకు మాత్రమే ఫోన్ ను వినియోగించాలని గంటలకొద్దీ స్మార్ట్ ఫోన్ ను చూస్తూ మైమరిచిపోతే మతిమరుపు వస్తుందని ఆ తర్వాత అనవసరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. రోజులో ఎంత వీలైతే అంత తక్కువగా మొబైల్ ఫోన్లను వినియోగించడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి నిపుణులు ఇంతగా చెబుతున్నా స్మార్ట్ ఫోన్ ల విషయంలో జనాల వైఖరి మారడం లేదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# కిడ్నీ జబ్బు వచ్చే ముందు సంకేతాలు.. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే అంతే మరి!

మూత్రపిండాలు మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇవి రక్తాన్ని వడపోయడం, వ్యర్థాలను తొలగించడం, శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటం, రక్తపోటును నియంత్రించడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, శరీరంలో అనేక సమస్యలు తలెత్తుతాయి. దీనినే కిడ్నీ జబ్బు అంటారు. కిడ్నీ జబ్బు యొక్క సంకేతాలు , లక్షణాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం, తద్వారా సకాలంలో చికిత్స అందించవచ్చు. కిడ్నీ జబ్బు యొక్క ప్రారంభ సంకేతాలు: కిడ్నీ జబ్బు యొక్క ప్రారంభ దశలో, ఎటువంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చు. అయితే, కొన్ని సాధారణ సంకేతాలు ఉన్నాయి, వాటిని గమనించడం ముఖ్యం. మూత్రవిసర్జన పరిమాణంలో మార్పులు (ఎక్కువ లేదా తక్కువ మూత్రవిసర్జన), మూత్రం యొక్క రంగులో మార్పులు (ముదురు రంగు, నురుగు లేదా రక్తం), మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట రావడం వంటి సంకేతాలు కన్పిస్తాయి. కాళ్ళు, చీలమండలు, పాదాలు, ముఖం , చేతుల్లో వాపు వంటి సమస్యలు తలెత్తుతాయి. నియంత్రణలో లేని అధిక రక్తపోటు కిడ్నీ జబ్బుకు ఒక ముఖ్యమైన కారణం , లక్షణాలు కన్పిస్తాయి. ఎటువంటి కారణం లేకుండా నిరంతరం అలసిపోవడం, బలహీనంగా ఉండటం వంటి సంకేతాలు కన్పిస్తాయి. ఆకలి లేకపోవడం, వికారం , వాంతులు. చర్మం పొడిబారడం , దురదగా ఉండటం. కండరాల నొప్పి, తిమ్మిరి వంటి రావడం కూడా కిడ్నీ జబ్బుకు ప్రారంభ సంకేతాలుగా పరిగణిస్తాయి. "మూత్రంలో అతి నురగ... కారణాలివే, నిర్లక్ష్యం చేస్తే తీవ్రనష్టం!' 5 కిడ్నీ జబ్బు మరింత తీవ్రమైన సంకేతాలు: కిడ్నీ జబ్బు ముదిరినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది , ఛాతీ నొప్పి. నిద్రించడానికి ఇబ్బంది. గందరగోళం, ఏకాగ్రత లేకపోవడం , జ్ఞాపకశక్తి సన్నగిల్లడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గుండె దడ , ఛాతీ నొప్పి వంటి సంకేతాలు కన్పిస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ పప్పు తిన్నారో.. మీ కథ కంచికే?" కిడ్నీ జబ్బుకు గల కారణాలు: కిడ్నీ జబ్బుకు అనేక కారణాలు ఉన్నాయి, వాటిలో మధుమేహం కిడ్నీ జబ్బుకు ఒక ప్రధాన కారణం. అధిక




రక్తపోటు కిడ్నీలను దెబ్బతీస్తుంది. కిడ్నీలోని వడపోత విభాగాల (గ్లోమెరులి) వాపు. కిడ్నీలలో తిత్తులు ఏర్పడే వంశపారంపర్య వ్యాధి. మూత్రపిండాల్లో రాళ్లు లేదా ఇతర అడ్డంకులు మూత్ర ప్రవాహాన్ని నిరోధించవచ్చు. కొన్ని మందులు , విష పదార్థాలు కిడ్నీలను దెబ్బతీస్తాయి. కిడ్నీ జబ్బు నిర్ధారణ: జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినివ "కళ్ళ క్రింద క్యారీ బ్యాగులా... ఈ సింపుల్ టిప్స్ తో మాయం!" కిడ్నీ జబ్బును నిర్ధారించడానికి, వైద్యులు వివిధ పరీక్షలను నిర్వహిస్తారు, వీటిలో మూత్రంలో ప్రోటీన్, రక్తం , ఇతర అసాధారణ పదార్థాల కోసం పరీక్షిస్తారు. రక్తంలో క్రియేటినిన్ , ఇతర వ్యర్థ పదార్థాల స్థాయిలను తనిఖీ చేయడం.




# నీ సొగసు చూడతరమా..!



'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణిత సుభాష్. ఈ కన్నడ ముద్దుగుమ్మ తెలుగులో చాలా సినిమాలు చేసింది. పలువురు స్టార్ హీరోలతో కలిసి సినిమాలు చేసింది. కానీ లక్ కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి స్టార్‌డం దక్కలేదు. పవన్ కళ్యాణ్‌తో అత్తారింటికి దారేది చిత్రంలో నటించిన ప్రణీత, ఎన్టీఆర్ సినిమా రభసలోనూ నటించిన విషయం తెల్సిందే. కానీ లక్ కలిసి రాకపోవడంతో ముద్దుగుమ్మకు లక్ కలిసి రాలేదు. హీరోయిన్‌గా పెద్ద సినిమాల్లో నటించలేదు. కానీ వరుస సినిమాల్లో నటించింది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు తెలుగులోనే కాకుండా కన్నడం, తమిళ చిత్రాల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ప్రణిత మళ్లీ బిజీ కావడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. అందుకోసం సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తోందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రణిత ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు ఇద్దరు పిల్లలకు తల్లి అయినప్పటికీ ఇప్పటికీ ప్రణిత ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కొత్తలో ఎలా ఉందో అలాగే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గానూ గుర్తింపు దక్కించుకుంది. ప్రణిత యొక్క రూపం ఇప్పటికీ యంగ్ హీరోయిన్స్‌కి పోటీ అన్నట్లుగా ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు అవుతున్నప్పటికీ ఈమెకు ఇప్పటికి మంచి గుర్తింపు ఉంది అనడంలో సందేహం లేదు. ఇప్పుడు ఈమె ఓకే చెప్పాలే కానీ వరుసగా ఆఫర్లు వచ్చి పడుతాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూనే నటిగానూ సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉంది. ప్రణిత యొక్క అందమైన రూపం కారణంగా ముందు ముందు మళ్లీ ఈమె బిజీ కావడం ఖాయం అనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమె గురించి మళ్లీ చర్చించుకునేలా చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఔట్ ఫిట్ కారణంగా ప్రణిత ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలు ఏమీ చేయడం లేదు. అయినా కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ కావడంతో పాటు, వార్తల్లో ఉండటం మనం చూస్తూ ఉన్నాం. ఈ ఔట్ ఫిట్ లో ప్రణిత సొగసు చూడతరమా అన్నట్లుగా ఉందంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. లైట్ కలర్ ఔట్ ఫిట్ లో డీసెంట్ హెయిర్ స్టైల్ తో చూపు తిప్పనివ్వని ప్రణిత అందంను చూసి ఇప్పటికీ చాలా మంది ప్రేక్షకులు వావ్ నిజంగా బాపు బొమ్మ అన్నట్లుగా ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటోల కారణంగా ప్రణిత ఇండస్ట్రీలో మళ్లీ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2010లో దర్శన్‌కి జోడీగా పోర్కి సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణిత అసలు పేరు ప్రణిత సుభాష్. కర్ణాటకలో జన్మించిన ఈమె మొదటి సినిమా కన్నడంలో చేసి ఆ తర్వాత టాలీవుడ్, కోలీవుడ్‌లో చేసిన విషయం తెల్సిందే. తెలుగులో ఈమె చేసిన బావ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుంది. కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. తమిళ్‌లో ఈమె కార్తీతో చేసిన సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. గత ఏడాది సైతం ఈమె నటించిన రెండు సినిమాలు వచ్చాయి. ప్రస్తుతం సినిమాలు చర్చల దశలో ఉన్నాయి అని, త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఓకే చెప్పబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రణిత మరో పదేళ్ల పాటు ఇండస్ట్రీలో కొనసాగాల్సిన అందాల మెటీరియల్ అంటూ ఆమె అభిమానులు సోషల్ మీడియాలో ప్రముఖంగా మాట్లాడుకుంటూ ఉంటారు.



# ఇందుకే కదా పవన్ ను నిజమైన ఓజీ అనేది

టాలీవుడ్ లో ప్రేక్షకులు ప్రస్తుతం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో దే కాల్ హిమ్ ఓజీ ఒకటి. ఈ సినిమా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడా చూసినా ఓజీ మేనియా కొనసాగుతోంది. ఓవర్సీస్ బుకింగ్స్ లో దూసుకుపోతున్న ఈ సినిమా తాజాగా అరుదైన ఘనత సాధించింది. ఉత్తర అమెరికాలో ఓజీ ఇప్పటికే ప్రీ సేల్స్ 1.75 డాలర్ల మిలియన్ల మార్క్ దాటింది. ఇందులో ఆశ్చర్యకం అటంటే ఈ 1.75 డాలర్ల మిలియన్ లో 1 మిలియన్ డాలర్లు కేవలం అమెరికాలోని అతిపెద్ద థియేటర్ చైన్ లలో ఒకటైన సినిమార్క్ నుంచే వచ్చింది. అయితే ట్రైలర్ విడుదల కాకముందే ఈ ఘనత సాధించడం పవన్ కల్యాణ్ నిజమైన ఓజీ అనే విషయాన్ని మరోసారి నిరూపించింది. ఇక ఈ చిత్రం అధికారిక ట్రైలర్ ఆదివారం (సెప్టెంబర్ 21)న ఉదయం 10:08 గంటలకు విడుదల కానుంది. ఈ మేరకు ప్రొడక్షన్ సంస్థ డీవీవీ ఇప్పటికే అధికారిక ప్రకటన ఇచ్చింది. సినిమా విడుదలకు ముందు ట్రైలర్ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందని మువీటీమ్ బలంగా నమ్ముతుంది. అయితే సినిమాపై ఉన్న హైప్ కు ప్రీమియర్స్ లో మంచి టాక్ బయటకు వస్తే, ఓజీ రికార్డులను ఆపడం ఎవరి వల్లా అవ్వదు. ఇప్పటికే రిలీజైన పాటలు, వీడియో గ్లింప్స్ కూడా భారీ రెస్పాన్స్ దక్కించుకుంటున్నాయి. దీనికి తోడు ఓవర్సీస్ బుకింగ్స్ మరింత హైప్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో




ధరల నిర్ణయం ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. టికెట్ ధరలపై స్పష్టత వచ్చిన తర్వాత ఇక్కడ కూడా బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. ఈ సినిమాపై మెగా అభిమానులు ఇప్పటికే ఉత్సాహంతో ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. ఇమ్రన్ హష్మి విలన్ పాత్ర పోషించారు. ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, షామ్, శ్రీయా రెడ్డి తదితరులు ఆయా పాత్రల్లో నటించారు. డివివి ఎంటర్టైన్మెంట్ నిర్మించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు.

# దేవరకొండ.. మరోసారి హిట్ కాంబో




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ.. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో ఇప్పటికే గీత గోవిందం సినిమా చేసిన విషయం తెలిసిందే. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ మూవీ.. భారీ విజయం సాధించింది. విజయ్ కెరీర్ లోనే ల్యాండ్ మార్క్ మూవీగా నిలిచింది. రష్మిక- విజయ్ కెమిస్ట్రీ, పరశురామ్ డైరక్షన్, గీతా ఆర్ట్స్ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్.. సినిమాను హిట్ గా మార్చాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అయితే గీత గోవిందం తర్వాత విజయ్.. గీతా ఆర్ట్స్ బ్యానర్ కాంబినేషన్ లో మరో మూవీ రాలేదు. కానీ అది జరగాలని అటు విజయ్ అభిమానులు.. ఇటు సినీ ప్రియులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. అయితే వారి కోరిక ఇప్పుడు తీరేలా కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా గీతా ఆర్ట్స్ కొత్త మూవీ తెరకెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఆ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆయన రీసెంట్ గా రిలీజ్ చేసిన లిటిల్ హార్ట్స్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. భారీ వసూళ్లు సాధిస్తోంది. బడ్జెట్ కు అనేక రెట్ల లాభాలు సంపాదిస్తోంది. దీంతో మేకర్స్ తాజాగా సక్సెస్ సెలబ్రేషన్స్ ను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, విజయ్ దేవరకొండ సహా పలువురు అటెండ్ అయ్యారు. అయితే ఆ వేడుకలో అల్లు అరవింద్ సమక్షంలోనే నిర్మాత బన్నీ వాస్, విజయ్‌తో మరోసారి సినిమా చేయబోతున్నట్లు అనౌన్స్ చేశారు. "విజయ్ భాయ్.. తొందరలో గీత గోవిందం సినిమాకు మించి మూవీ తీద్దాం. అది ఎలాంటి హిట్ కొట్టాలి అంటే.. దాన్ని ముట్టుకోవాలంటే కెరీర్ లో చాలా టైమ్ పట్టాలి. అలాంటి హిట్ కొడదాం. అల్లు అరవింద్ గారికి, నాకు చాలా ఇష్టమైన హీరో విజయ్" అని బన్నీ వాసు తెలిపారు."అల్లు అరవింద్ గారు.. రోజూ నన్ను అడుగుత ున్నారు.. ఏం ఆలోచిస్తున్నావని.. విజయ్ మూవీ గురించి అని.. ఎలా చేద్దాం ఏం చేద్దాం అని డిస్కస్ చేస్తున్నారు. కొట్టేది మాత్రం చాలా గట్టిగా కొడదాం.. నేను, అరవింద్ గారు నీ విషయంలో చాలా కసిగా ఉన్నాం. చాలా వెయిట్ చేస్తున్నాం. నీ కెరీర్ లో గీతా ఆర్ట్స్ నుంచి మరో హిట్ ఇస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే బన్నీ వాసు కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు తెగ రెస్పాండ్ అవుత ున్నారు. ఈసారి విజయ్ ఇమేజ్ ను మరోస్థాయికి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోందని అంటున్నారు. మాస్ ?ఫ్యామిలీ టచ్ ఉన్న కథతో మూవీ తీస్తారేమోనని గెస్ చేస్తున్నారు. మరో బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని బన్నీ వాసు కామెంట్స్ ప్రకారం చెప్పొచ్చని అంటున్నారు.

# రావిపూడి స్పీడును తట్టుకోవడం కష్టమే!

తెలుగు సినిమా సత్తా ప్రపంచ స్థాయికి ఎదిగిన నేపథ్యంలో ప్రతీ సినిమానీ మేకర్స్ ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేస్తూ, మేకింగ్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నారు. అందులో భాగంగానే నిర్మాతలు భారీ బడ్జెట్ తో సినిమాలను నిర్మిస్తుంటే, డైరెక్టర్లు ప్రతీ ఫ్రేమ్ విషయంలో పర్ఫెక్షన్ కోసం పాకులాడుతున్నారు. అందుకే ప్రతీ సినిమా అనుకున్న దానికంటే లేటవుతుంది. పర్ఫెక్షన్ ను దృష్టిలో పెట్టుకుని దర్శకనిర్మాతలు, హీరోలు కూడా తమ సినిమా రావడం కాస్త లేటైనా పర్లేదు అనుకుంటున్నారు. కానీ లేట్ అనే పదానికి అనిల్ రావిపూడి మాత్రం మినహాయింపు. ఈ మధ్య ఏ డైరెక్టర్ అయినా చెప్పిన డేట్ కు సినిమాను రిలీజ్ చేయడానికే నానా తిప్పలు పడుతుంటే అనిల్ రావిపూడి మాత్రం తన సినిమా షెడ్యూల్స్ అన్నింటినీ అనుకున్న దాని కంటే ముందే పూర్తి చేస్తూ అందరినీ ఆశ్చర్యపరు స్తున్నారు .మెగాస్టార్‌తో మన శంకరవరప్రసాద్ గారు.. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్‌బస్టర్ ను అందుకున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో మన



శంకరవరప్రసాద్ గారు సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో వెంకటేష్ ఓ గెస్ట్ రోల్ చేయనున్నారనే విషయాన్ని ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ కూడా చేశారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అక్టోబర్ లో భారీ షెడ్యూల్ తాజా సమాచారం ప్రకారం మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు సంబంధించి అక్టోబర్ లో ఓ భారీ షెడ్యూల్ ను ప్లాన్ చేశారట మేకర్స్. ఈ షెడ్యూల్ తో సినిమా మేజర్ షూటింగ్ ను పూర్తి చేసే ప్లానింగ్ లో అనిల్ ఉన్నారని, ఈ అక్టోబర్ షెడ్యూల్ లోనే విక్టరీ వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని తెలుస్తోంది. సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా, వీలైనంత త్వరగా షూటింగ్ ను పూర్తి చేసి, ప్రమోషన్స్ కోసం కాస్త ఎక్కువగా టైమ్ ను కేటాయించాలని చూస్తున్నారట అనిల్.

# ఉల్లిరైతులకు 50 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



కర్నూలు(విజయసారథి):ఉల్లిరైతులను అన్నివిధాలుగా అదుకునే నిమిత్తం గాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెక్టారుకు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కర్నూలు జిల్లా రైతాంగం తరుపున కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వై.సి.పి. ప్రభుత్వం హయాంలో ఉల్లిరైతులకు చేయాల్సినంత ద్రోహం చేసి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ఉ ల్లిరైతుల గురించి అసత్య ప్రచారానికి పూనుకుంటూ ఉల్లి రైతుల పట్ల కపట ప్రేమ, చూపుతున్నారనీ అన్నాడు. ఈ రోజు వారు తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయం మంగళగిరి నందు పత్రికలు, మరియు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉల్లిరైతులకు క్వింటాలుకు రూ. 1200లు మద్దతు ధర ప్రకటించిందనీ, ఆ ప్రకారం మార్కెఫెడ్ ద్వారా ఉ ల్లిని కొనుగోలు చేసి ఉల్లిరైతులకు న్యాయం చేకూర్చగా నేడు వై.సి.పి. నాయకులు దానిని జీర్ణించుకోలేక కొంతమంది వై.సి.పి. మద్దతుదారులతో ధర్నాలు చేయడం, ప్రభుత్వానికి చడ్డపేరు తెచ్చే,దుకు ప్రయత్నిస్తున్నారనీ, కొంతమందిని ఫేక్ ఆత్మహత్యలకు కూడా ఉసిగొలిపారనీ, అసలైన ఉ రైతులు మాత్రం తమకు ప్రభుత్వం న్యాయం చేకూర్చిందనీ వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హాఃమీని నిలబెట్టుకుందని రాష్ట్రంలో ఉల్లిదరల పతనంతో ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతన్నలకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయించిందనీ, ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై రూ. 100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగువేయకూడదనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కూటమి పార్టీలు ఇచ్చిన హామీ ప్రకారం రైతన్నకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయంగా అందిచేందుకు గాను, మొదటి విడతగా రూ. 7వేలు రైతుల కాతాలలో జమచేయబడినట్లు తెలియజేశారు. ఇందుకు రూ. 3,7800 కోట్లు ఖర్చుచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే మామిడి రైతుకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు, పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందనీ, ఇందుకోసం రూ. 273 కోట్లు ఖర్చుచేసిందనీ గుర్తుచేశారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు గాను కి.లో. రూ.12 చొప్పున ప్రభధుత్వం కొనుగొలును ప్రారంభించింది. అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. గడిచిన 15 నెలల్లో 90% పైగా రైతులకు డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్దరించింది. దాస్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులకు డబ్బులు జమచేస్తోంది. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు 1679 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని వారు గుర్తుచేశారు.జగన్రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.2. రూ.4 వరకు పడిపోయి రైతులు రెడ్డెక్కిన సందర్భాలు ఎన్నో వచ్చాయి. క్వింటా ఉల్లి దర రూ.517 కి పడిపోయింది. ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ చేసాన్న జగన్రెడ్డి మాటతప్పి, మడిమతిప్పాడు. రైతుల గోడు పట్టించుకోలేదు. మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాల్సిందనీ రైతులు హెచ్చరిస్తే కూడా జగన్ ప్యాలెస్లో విలాసాల్లో మునిగి తేలాడుతూ శారు. రైతుల గురించి పట్టించుకోలేదు. గతంలో టిడిపి హయాంలో 2016లో ఉల్లి ధరలు పధనమైనప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉ ల్లిని కొనుగోలు చేసి, రూ. 7 కోట్లు చెల్లించిందనీ గుర్తుచేశారు. 2018లో 3.48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించిందనీ, 2020 జగత్రెడ్డి ప్రభు త్వం రూ.770 లు ప్రకటించింది కానీ ఒక్క రైతు దగ్గరకూడా ఉ ల్లికొనుగోలు చేయకుండా రోడ్డుపక్కన పడేసిందనీ తెలిపారు. 2019-2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి దరలు పతనమయ్యాయనీ, దాదాపు ఉల్లి దరలు 40% వరకు పడిపోయాయనీ ఉల్లి రైతులకు కన్నీల్లే మిగిలాయని వివరించారు. కూటమి ప్రభుత్వం పంటల ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగానిలిచింది అయితే వర్షాబావం, ప్రకృతివైపరిత్యాల సమయంలో రైతులకు బరోసా కల్పిస్తోంది కూటమి ప్రభుత్వమని రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాదాన్యతనిస్తూ ముందుకు వెల్తున్నది కూటమి ప్రభుత్వమని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటూ వారిని అన్ని విధాలుగా అదుకుంటూన్నది. కూటమి ప్రభుత్వమని వివరించారు.

# జిల్లాలో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు

**రుషికొండ వద్ద మెగా బీచ్ క్లీనింగ్, అవగాహన ర్యాలీ నిర్వహణ**

**అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటిన అధికారులు.**

విశాఖపట్టణం(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ఉత్సాహంగా చేపట్టారు. మూడో శనివారం థీమ్ కు అనుగుణంగా గ్రీన్ ఏపీ నినాదంతో పలు చోట్ల మొక్కలు నాటారు. మరికొన్ని చోట్ల మొక్కలు పంచిపెట్టారు.



పచ్చదనం పెంపు, హరిత వనాల రక్షణ, సంరక్షణకు అనగుణంగా పలు రకాల చర్యలు చేపట్టారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండ వద్ద పర్యాటక, జీవీఎంసీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విభాగాల ఆధ్వర్యంలో మెగా బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టారు. పలువురికి మొక్కలు పంచిపెట్టారు. గ్రీన్ ఏపీ నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే కొమ్మాది క్రీడా మైదానంలో శిక్షకులు, క్రీడాకారులు మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తి నింపారు. కేజీహెచ్ ఆవరణంలో మొక్కలు నాటిన వైద్యాధికారులు, వైద్యులు స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని కాపాడుతూ ప్రతిజ్ఞ చేశారు. సచివాలయాల జిల్లా నోడల్ అధికారి ఆధ్వర్యంలో గండిగుండం గ్రామ పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీఎంఎస్ఐడీసీ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ వెల్ఫేర్, డీఆర్డీఏ, పంచాయతీ రాజ్ విభాగాల పరిధిలో, జిల్లా కలెక్టరేట్లో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# బోర్ వెల్స్ అసోషియేషన్ కు ప్రత్యేకంగా భవన్ ఏర్పాటు చేస్తాం.

**శ్రీవెంకటేశ్వర బోర్ వెల్స్ అసోషియేషన్ ని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- చనిపోయిన కార్మికుని కుటుంబానికి 3లక్షల ఆర్థిక సాయం**

**ఎక్కడ ఏ కష్టం వచ్చినా వీరు ముందుంటున్నారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అసోషియేషన్ భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే.**

అనంతపురం(విజయసారథి):ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా భవన్ నిర్మిస్తామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని శాంతి నగర్ బోర్డ్ లో వడ్డే యూనియన్, శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల మరణించిన కార్మికుడు మహేష్ కుటుంబానికి అధ్యక్షుడు మారెప్ప, ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, సెక్రటరీ కదిరప్ప, జాయింట్ సెక్రటరీ బెల్లపు కొండ వెంకటేశులు, ట్రెజరర్లు కుమార్, బాల అంకన్న ఆధ్వర్యంలో 3లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోర్ వెల్స్ అసోసియేషన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అసోషియేషన్ 19ఏళ్ల క్రితం ఏర్పడిందని.. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పని చేస్తోందన్నారు. కరోనా సమయంలో పేదలకు కూరగాయరలు, నిత్యవసరాలు అందజేశారన్నారు. నడిమివంక పొంగి వరదలు వచ్చిన సమయంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఎవరికి కష్టం ఉన్నా వీరు సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పుడు కార్మికుల పక్షాన నిలబడటం హర్షించదగ్గ విషయమన్నారు. వడ్డెర్ల కులవృత్తుల సమస్యల పరిష్కార విషయంపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఈ అసోషియేషన్ కు స్థలంతో పాటు ఒక భవనం నిర్మించాలని కోరారని.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారులతో మాట్లాడి త్వరలోనే దీనిని నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి అంగన్వాడి పార్లమెంట్ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బోర్ వెల్ అసోసియేషన్ సభ్యులు కిషోర్, చిన్న వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, పోలన్న, రమేష్, రాము వడ్డెర్ల కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**- నదులను శుభ్రంగా ఉంచు - ప్రకృతిని గౌరవించు.**

**సిడబ్ల్యుసి అధికారి బి.నాగార్జున.**

మంత్రాలయం(విజయసారథి):మండల కేంద్రమైన మంత్రాలయంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నదుల వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం మంత్రాలయంలో సిడబ్ల్యుసి అధికారులు ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం సెంట్రల్ వాటర్ కమిషన్ సబ్ ఇంజినీర్ బి.నాగార్జున ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం తుంగభద్ర నది తీరాన్ని తన సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. నది తీరంలోని వ్యర్థాలను తొలగించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంప్ యాడ్ కు తరలించారు.సిడబ్ల్యూసి అధికారి నాగార్జున మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిడబ్ల్యుసి అధికారి జూనియర్ ఇంజినీర్ సి.మధు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రకృతిని గౌరవిస్తూ నదులను పరిశు భ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

# సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

**దిశా చైర్ పర్సన్, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి**

**జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా)**

**సమీక్ష సమావేశం**



కడప(విజయసారథి):కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు పేదలకు సక్రమంగా అందించేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కడప పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో దిశా చైర్పర్సన్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా,కడప నగర మేయర్ సురేష్ బాబు,జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.... దిశా కమిటీ సమీక్ష సమావేశం జిల్లాలో రెండవసారి నిర్వహించడం జరుగుతోందన్నారు. దిశా కమిటీ సుపరిపాలనతో ముందడుగు వేయడానికి కీలకమైన అంశం అని, దీని ద్వారా దేశంలోని ప్రతి గ్రామాన్ని సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు పర్యవేక్షించేలా చేస్తుందన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మానిటరింగ్ చేయడం కోసం ఈ దిశ కమిటీ ఏర్పాటు అయిందని ఈ పథకాలలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి వాటిని ప్రజలకు చేరవేయాలని ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు అయిందని తెలిపారు.జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి అనేది ఈ కమిటీ ద్వారా చర్చించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ, స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న అరటిపంట కు క్రాప్ ఇన్సూరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉల్లి రైతులకు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని, ఉల్లి మార్కెటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్ఠి సారించాల్సిన అవసరం ఉ ందని తెలిపారు. అందుకు స్పందనగా.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఉల్లి సాగులో ఉందన్నారు. మన జిల్లాలో పండే ఉల్లి పంటను పూర్తిస్థాయిలో విదేశాలకు ఎగుమతులు చేసుకోవడం జరుగుతుంది. మనం ఉపయోగించే ఉల్లి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ లో ఉల్లి ఎగుమతులకు అడ్డంకులు రావడంతో, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉల్లి రైతులకు, వ్యాపారులకు ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులను అదిగమించే చర్యలను చేపడుతున్నామన్నారు. ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది అక్రమాలకు పాల్పడినా, తప్పుడు బిల్లులు, తప్పుడు మస్టర్ రికార్డులు నమోదు చేసినా వారిపై చర్యలు తీసుకోవడంపై ఎంపీ అవినాష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తప్పు చేసిన వారు ఎవరైనా సరే శాఖాపరమైన చర్యలు తప్పవని, ఆ మేరకు అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డ్వామా పిడికి ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో అక్రమ మైనింగ్ జరుగుతోందన్న ఫిర్యాదులు అందుతున్నాయని.. మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ మైనింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు. రిజిస్టర్ చేసుకుని, అనుమతి పొందిన వారికే.. తవ్వకాలకు అనుమతి ఇస్తే.. రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందన్నారు.కడప నగరంలో 21 వేల ముంది పేదలకు హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అయితే.. ఇంతవరకు గృహ నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయని.. ఎక్కడ లోపం ఉందని కడప నగర మేయర్ సురేష్ బాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే బి.మఠం, బద్వేలు మండల పరిధిలో కూడా పేదలకు మంజూరైన గృహాలు అసంపూర్తిగా ఉన్నాయని, పేదలు అవస్థలు పడుతున్నారని, త్వరితగతిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని బద్వేలు ఎమ్మెల్యే డా. సుధా కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మండల పరిషత్, గ్రామ పంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనుల నిర్వహణలో రిజర్వేషన్ పద్దతిని పాటిస్తూ.. సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలకు అవకాశం కల్పించాలని, పనుల ప్రతిపధనలను వారి దృష్టికి తీసుకురావాలని జెడ్పి ఛైర్మన్ రాంగోవిందరెడ్డి సభఅధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చారు. డ్వామా ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన, పంచాయతీరాజ్ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, హౌసింగ్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వ్యవసాయ శాఖ ఈ నామ్ మార్కెటింగ్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ ఫర్టిలిటీ పథకం, పొలంబడి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పీఎం కిసాన్, పరంపరాగత్ కృషి వికాస్ యోజన, గ్రామీణ నీటి పారుదల వ్యవస్థ, నేషనల్ అనిమల్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రాం, నేషనల్ అనిమల్ ఇన్సిమినేషన్ ప్రోగ్రాం, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్,, నేషనల్ హైవేస్ తదితర శాఖలవారీగా జరుగుతున్న కార్యక్రమాలపై దిశా చైర్ పర్సన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా అంశాలలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అధికారులకు దిశా చైర్పర్సన్ పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉపయోగపడే పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అదనంగా నిధులు అవసరమైతే కేంద్రం నుంచి తెచ్చుకోవడానికి వీలుంటుందని, అందుకు తాము కూడా కృషి చేస్తామని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని కడప పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా సరిదిద్దుకొని వాటిని పరిష్కరించుకోవాలన్నది ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు.మొదటి సమావేశంలో తీసుకున్న సమస్యలపై యాక్షన్ ప్లాన్ రిపోర్ట్ తయారు చేసి నివేదించడం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు అన్ని గ్రామాల్లో 95% సిమెంట్ రోడ్లు పూర్తి చేశామన్నారు.మిగిలిన18 గ్రామాల్లో 250 జనాభా ఉన్న గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రోడ్లు పూర్తి చేస్తామన్నారు.రైతులకు అత్యంత ఉపయోగకరమైన ఉద్యాన పంటలకు అవసరమైన మైక్రో ఇరిగేషన్ పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. అవసరం ఉన్న ప్రతి రైతుకు బిందూసేద్య పరికరాలు అందజేస్తామని తెలిపారు.హార్టికల్చర్ లో 60 వేల ఎకరాల్లో లక్ష్యం నిర్దేశించుకున్నామని ఇందుకు ప్రతి గ్రామంలో రైతులను ప్రోత్సహించడానికి ప్రజాప్రదినిదులు కోరారు.డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్.సి, ఎస్టీలకు 100% రాయితీస్తున్నామని ఇతరులకు 90% సబ్సిడీ వస్తుందని అన్నారు.మినీ గోకులాల నిర్మాణం కోసం.. మండలానికి 50 పరిమితికి మించి అవసరాన్ని బట్టి మంజూరు చేయడం జరుగుతుందని.. ఈ విషయంలో ప్రజాప్రతినిధులకు ఎలాంటి సంశయం అవసరం లేదన్నారు.జాతీయ స్థాయిలో చీనీ దిగుబడి మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటుతో ఈనాం పద్దతిని జిల్లాలో అవలంభిస్తున్నాం. రైతులు, ట్రేడర్లు నష్టపోకుండా.. ఈనాం పద్దతిని అమలు చేస్తున్నాం. మార్కెటింగ్ నిర్వహణలో.. దక్షిణ భారత దేశంలోనే చీనీ పంటకు పులివెందులను ఒక ప్రసిద్ధ వేదికగా తీసుకురావడం జరుగుతోందన్నారు.జిల్లాలో యూరియా స్టాకు ఈ సీజన్ కు సరిపడా పుష్కలంగా అందుబాటులో ఉందని, ఎకరాకు రెండు బస్తాలు చొప్పున ఈ కేవైసి చేయించుకున్న ప్రతి రైతుకు ఖచ్చితంగా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహా మేరకు ప్రణాళిక ప్రకారం రైతులకు విడతల వారీగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.ప్రభుత్వం అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాలతో పాటు అన్ని గ్రామాలకు రహదారుల కనెక్టివిటీని సంపూర్ణంగా చేపట్టడం జరిగిందని, అలాగే.. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాల నిమిత్తం గ్రావెల్ రోడ్లను కూడా.. ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు.ఈ కమిటీ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ...మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఉపయోగపడే పనులను అనుమతులను సత్వరం పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారుకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉ పాధి హామీ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. మండలాలు, గ్రామాల్లో పంచాయతీ మున్సిపల్ మండల తీర్మానం మేరకు పనులు చేపట్టాలని కోరారు. గ్రామ సభల్లో ప్రతిపాదించిన సిసి రోడ్లు, కాలువ నిర్మాణాలకు సంబంధించి ఎక్కడెక్కడ పనులు చేపట్టిన వివరాలను ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు. అంతకుముందు సమావేశం ప్రారంభంలో వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు... డ్వామా 2025- 26 సం రానికి ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 1750 పనులు లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటివరకు 810 పనులకు ఆమోదం తెలిపారు. వేతన కూలీల కింద 132 కోట్లు చెల్లించామన్నారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన(పి.ఎం.కె.ఎస్.వై) పథకం కింద 9 మండలాలలో 39,613 హెక్టార్లలో 20 కోట్లతో అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద కడప మినహా 6 నియోజకవర్గాల్లో 24 పనులకు సంబంధించి 21 పనులు పూర్తికాగా 89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి గ్రామసభ యోజన 2023-24 సంబంధించి బద్వేల్ కమలాపురం మైదుకూరు ప్రొద్దుటూరు పులివెందుల నియోజకవర్గాల్లో 20 పనులకు గాను 24 కోట్లు ఖర్చు చేయగా ఇందులో 6 పనులు పూర్తికాగా 12 పనులు పురోగతిలో ఉన్నాయి. నేషనల్ రూరల్ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఏజెన్సీ కింద బద్వేలు కమలాపురం మైదుకూరు రాజంపేట నియోజకవర్గాల్లో 11 పనులు 15.68 కిలోమీటర్లు రోడ్లు పురోగతిలో ఉన్నాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా రాజంపేట తో కలిపి ఏడు నియోజకవర్గాల్లో అర్బన్ కు సంబంధించి 88342 ఇల్లులు, గ్రామాలకు సంబంధించి 3097 ఇల్లులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి అని తెలిపారు. 2025-26వ సంవత్సరానికి సంబంధించి ఈనామ్ కడప అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ద్వారా 6,140 మంది రైతులు లబ్ధి పొందగా 102 కోట్ల వ్యాపారం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 7214 సాయం హెల్త్ కార్డు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పొలంబడి పథకం కింద ఉమ్మడి జిల్లాలో 2024 ఖరీఫ్ కు సంబంధించి 218680 ఆర్థిక లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి పిఎం కిసాన్ పథకం కింద ఉమ్మడి జిల్లాలో 1,77,107 మంది రైతులకు 70 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.

# విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

### ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో చదివి నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రణయ్ బాబు, నితీష్ నాయక్‌లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మెడిసిన్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఏపీఆర్జేసీ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో ఇంటర్ కోర్సుతో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించారన్నారు. ప్రణయ్ బాబుకు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల, నితీష్ నాయక్‌కు అనంతపూర్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందారన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలిని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ కొరకు కలెక్టరేట్ రిజర్వ్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఐ. శ్రీదేవి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సెట్విన్, సమాచార శాఖ కార్యాలయాల్లో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర

### మొక్కలు నాటిన డీడీ కె. సదారావు, సెట్విన్ సీఈవో కవిత

### – భాగస్వామ్యమైన రెండు కార్యాలయాల అధికారులు, సిబ్బంది

విశాఖపట్టణం(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సమాచార పౌర సంబంధాల శాఖ, సెట్విన్ శాఖ కార్యాలయాల ఉమ్మడి ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. రెండు కార్యాలయాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించారు. ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. సెప్టెంబర్ నెల మూడో శనివారం థీమ్ గ్రీన్ ఏపీకి అనుగుణంగా మొక్కలు నాటారు. వాటికి నీరు పోసి రక్షణ కంచెలు ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, సెట్విన్ ఇన్చార్జి సీఈవో కవిత, ఇతర అధికారులు పాల్గొని స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రతకు, పచ్చదనం పెంపొందించుటకు నిబద్ధతతో కృషి చేస్తామని ప్రతినబూనారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, సెట్విన్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్. సుధాకర్, ఇతర అధికారులు వెంకటరావు, రామకృష్ణ, కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు కుడా చైర్మన్ సోమిశెట్టి



కర్నూలు(విజయసారథి):కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉల్లిదరల పతనంతో ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతన్నలకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలనీ నిర్ణయించిందనీ, ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనకడుగువేయకూడదనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఏడాదికి రూ. 20 వేలు రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తామని చెప్పిన ప్రకారం ఇప్పటికే మొదటి విడతగా రూ.7వేలు రైతుల కాతాల జమచేయబడ్డాయనీ గుర్తుచేశారు. ఇందుకు రూ. 3,7800 కోట్లు ఖర్చుచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే మామిడి రైతుకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు, పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందనీ, ఇందుకోసం రూ. 273 కొట్లు ఖర్చుచేసిందనీ గుర్తుచేశారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు గాను కి.లో. రూ.12 చొప్పున ప్రభధుత్వం కొనుగొలును ప్రారంభించింది. అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. గడిచిన 15 నెలల్లో 90% పైగా రైతులకు డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్దరించింది. దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులకు డబ్బులు జమచేస్తోంది. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు 1679 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని వారు గుర్తుచేశారు.–ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యం :–జగన్రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.2. రూ.4 వరకు పడిపోయి రైతులు రెడ్డెక్కిన సందర్భాలు ఎన్నో వచ్చాయి. క్వింటా ఉల్లి దర రూ. 517కి పడిపోయింది. ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ చేస్తాన్న జగన్రెడ్డి మాటతప్పి, మడిమతిప్పాడు. రైతుల గోడు పట్టించుకోలేదు. మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాల్సిందనీ రైతులు హెచ్చరిస్తే కూడా జగన్ ప్యాలెస్లో విలాసాల్లో మునిగి తేలాడుతూ శారు. రైతుల గురించి పట్టించుకోలేదు. గతంలో టిడిపి హయాంలో 2016లో ఉల్లి ధరలు పథనమైనప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి, రూ. 7 కోట్లు చెల్లించిందనీ గుర్తుచేశారు. 2018లో 3.48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించిందనీ, 2020 జగన్రెడ్డి ప్రభు త్వం రూ. 770 లు ప్రకటించింది కానీ ఒక్క రైతు దగ్గరకూడా ఉల్లికొనుగోలు చేయకుండా రోడ్డుపక్కన పడేసిందనీ తెలిపారు. 2019–2024 మద్య కాలంలో అనేకసార్లు ఉల్లి దరలు పతనమయ్యాయని, దాదాపు ఉల్లి ధరలు 40% వరకు పడిపోయాయనీ ఉల్లి రైతులకు కన్నీల్లే మిగిలాయని వివరించారు. కూటమి ప్రభుత్వం పంటల ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగానిలిచింది అయితే వర్షాబావం, ప్రకృతివైపరిత్యాల సమయంలో రైతులకు బరోసా కల్పిస్తోంది కూటమి ప్రభుత్వమని రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాదాన్యతనిస్తూ ముందుకు వెల్తున్నది కూటమి ప్రభుత్వమని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటూ వారిని అన్ని విధాలుగా అదుకుంటూన్నది. కూటమి ప్రభుత్వం అయితే జగన్రెడ్డి, వారి పార్టీ నాయకులు ఉల్లిరైతుల పట్ల బూటకపు ప్రేమచూపుతూ వారిని ఫేక్ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని అన్నారు. ఇకనైన వై.సి.పి. వారు తమ ప్రభుత్వం హయాంలో ఉల్లిరైతులకు ఏ మేలు చేశారో వివరిస్తే బాగుంటుదనీ సూచిస్తున్నా.

# కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఊరట కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

### ఉల్లి రైతులకు హెక్టార్ కు రూ. 50 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

### సోమవారం నుండి రూ.1200 లు మద్దతు ధర అమలు లో ఉండదు.

### రైతులు తమ ఉల్లి పంటను కళ్ళాల్లో కాని, లోకల్ ట్రేడర్స్ దగ్గర, ఇతర మార్కెట్లలో ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చు.

### ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు.: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు(విజయసారథి):కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జిల్లా లోని ఉల్లి రైతులకు హెక్టారు కు రూ. 50 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి రూ.1200 లు మద్దతు ధర అమలు లో ఉండదని, రైతులు కళ్ళాల్లో కాని, లోకల్ ట్రేడర్స్ దగ్గర, ఇతర మార్కెట్లలో కాని, తమ ఉల్లి పంటకు ఎక్కడ మంచి ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డ్ లో అమ్ముడుపోని ఉల్లిని రైతులు తీసుకువెళ్లి ఎక్కడైనా అమ్ముకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు లేదా వరదలు వస్తే విపత్తు సాయంగా హెక్టార్ కు రూ.25 వేలు మాత్రమే మంజూరు చేయడం జరిగేదని, కానీ ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు రెట్టింపు మొత్తంతో హెక్టార్ కు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సోమవారం నుండి మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయవిక్రయాలు ట్రేడర్స్ ద్వారా జరుగుతాయని, ఖఆఖూ సిస్టం అమలులో ఉండదని, అలాగే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ఉండదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించి, మార్కెట్ యార్డ్ కు ఉల్లి తీసుకురావద్దని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి చేస్తున్నారు

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్

కర్నూలు(విజయసారథి):కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.



# 6 వేల మొక్కలతో 'గ్రీన్ సిటీ' నిర్మాణానికి పునాది

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### మొక్కల సంరక్షణలో ప్రజల సహకారం కీలకం

### ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం









కర్నూలు(విజయసారథి):కర్నూలు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఒకే రోజు 6 వేల మొక్కలతో బలమైన పునాది వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నాటిన మొక్కలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రజలందరూ మొక్కలను బాధ్యతగా సంరక్షించేందుకు సంకల్పిస్తే, భవిష్యత్తులో కర్నూలు ఆకుపచ్చటి నగరంగా అవతరిస్తుందని కమిషనర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం హరితాంధ్ర అంశంపై పెద్దపాడు రహదారిలో కమిషనర్, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అలాగే "స్వచ్ఛత హి సేవ 2025" కార్యక్రమంలో భాగంగా డివైడర్లపై మొక్కలు నాటారు. అదేవిధంగా కమిషనర్ నగరపాలక కార్యాలయంలో, సంకల్ బాగ్ వద్ద ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని, గత మూడు మాసాలుగా 12 వేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. శనివారం 6 వేల మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించేలా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది 30 వేల మొక్కలు నాటాలని సంకల్పించామని, ఇప్పటికి 18 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. నవంబర్ నాటికి మరో 12 వేల మొక్కలు నాటుతామన్నారు. ఎన్‌క్యాప్ నిధులతో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గ్రీన్ సిటీ నిర్మాణానికి ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, విద్యార్థులు ముందడుగు వేయాలని కమిషనర్ కోరారు. ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పంనగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాలు ఆడంబరంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ల చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం వెల్లువెత్తింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, కృష్ణలత, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 22 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు(విజయసారథి): సెప్టెంబర్ 22 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com